స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 103 | హైదరాబాద్ | శనివారం | 21-4-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

సాంస్కృతిక సమైక్యతా: లలితకళా అకాడమీ

హైదరాబాద్, ఏప్రిల్ 20: [illegible] లలిత కళా అకాడమీలు దేశసాంస్కృతిక సమైక్యతకు కావలసినటువంటి [illegible] లలితకళా అకాడమీ అధ్యక్షుడు గుజరాత్ గవర్నర్ మెహతీనవాజ్ జంగ్ ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ఆధ్వర్యాన విద్యా [illegible] చిత్రకారుల తొలికళా ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు. ఈ ప్రదర్శనం ఇతర రాష్ట్రాలకు కూడా పంపబడాలని ఆయన సూచించారు. పేద చిత్రకారులకు రాష్ట్ర అకాడమీ ఆర్థిక సహాయం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర లలితకళా అకాడమీ అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి స్వాగతమిచ్చారు. కన్వీనర్ శ్రీ వి. టి. రెడ్డి నివేదిక సమర్పించారు. శ్రీ వి. మధుసూదనరావు ధన్యవాదాలర్పించారు.

అమ్మకమునకు

(1) ఫతేదర్వాజావద్ద స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వెనుక ప్రక్కగల 4 ఎకరములలోని 2 భాగములతో ఒక గార్డెన్.

(2) సరూర్ నగర్‌లో 200 చ. గ. స్థలంలోగల ఒక ఇల్లు

స్వాధీనము గా సంప్రదించండి

ఆటో స్పేర్స్ (ఇండియా)

పిగ్లంబర్ బజార్, హైదరాబాద్ ఫోన్ 4731

తటస్థరాజ్యాల రాజీపథకంపట్ల జెనీవాసభలో సుముఖ పరిస్థితి

అమెరికా ప్రయోగాలు ప్రారంభిస్తేమాత్రం ఇక చర్చలు ఉండవని రష్యా హెచ్చరిక

ప్రయివేటు రంగం సంకుచిత దృష్టిపట్ల శ్రీసంజీవరెడ్డి విచారం

దేశప్రయోజనకరమైన లఘు మధ్యతరహా పరిశ్రమల స్థాపనకై పెట్టుబడిదారులకు విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 20

భారీ పరిశ్రమలకన్నా లఘు, మధ్యతరహా పరిశ్రమలు దేశానికెంతో లాభదాయకమని పెట్టుబడిదారులు వాటిస్థాపనకై ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి అభిప్రాయ పడ్డారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల చేంబర్ల సమాఖ్య ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడిన రాష్ట్ర వర్తకుల సమ్మేళనమును నేడు ఇచట ప్రారంభిస్తూ కొద్దిపాట పెట్టుబడితో పరిశ్రమలను స్థాపించి వర్తకులు దేశఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"భారీ పరిశ్రమలకునేనువ్యతిరేకిని కాను. పంజాబును దర్శించి అచట లఘు, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిని చూచిన తర్వాత వాటిస్థాపన వల్ల నిరుద్యోగ సమస్య తీరగలదను నమ్మకం కుదిరింది. ఆంధ్రప్రదేశ్‌లో యిట్టి పరిశ్రమలు తగు అభివృద్ధి చెందలేదు. ఆంధ్రప్రదేశ్‌ను బొంబాయి, తదితర గొప్పప్రాంతాలతో పోల్చి భారీ పరిశ్రమలు తక్కువేనని శేంద్రానికి ఫిర్యాదు చేయుటలో సబబులేదు. పంజాబువంటి రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని వారివలెనే లఘు మధ్యతరహా పరిశ్రమలలో అభివృద్ధిసాధించాలి." అన్నారు ముఖ్యమంత్రి.

"ఆంధ్రప్రదేశ్ వర్తకులలోనూతన వనులందు అభిరుచి తక్కువగాఉంది ప్రయివేటురంగ సంకుచితభావం కలిగి యున్నందునవే పెద్ద ప్రభుత్వంరంగ పరిశ్రమలు యేర్పాటు చేయబడుచున్నవి." అని ఆయన అన్నారు.

ఈ సందర్భమున ముఖ్యమంత్రి విద్యుచ్ఛక్తి కొరతనుప్రస్తావించి ప్రభుత్వం త్వరలో యీ సమస్యపై పరిశీలనజరిపి కొరతను తీర్చుటకు ప్రయత్నిస్తుందని హామీ యిచ్చారు.

ప్రయివేటు రంగంలో విద్యుచ్ఛక్తి కేంద్రాల నెలకొల్పుటకు అనుమతించాలని సమాఖ్య అధ్యక్షుడు చేసిన అభ్యర్థనను ప్రస్తావించి ప్రయివేటు యాజమాన్యం క్రమంగా యీ బాధ్యతను నిర్వహించవలసినదని 1954-55 లో అన్ని ప్రయివేటు విద్యుదుత్పాదక కేంద్రాలను వశపరచుకొనుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, అయినా యేనైనా గట్టి ప్రతిపాదనలు వస్తే ప్రభుత్వం పరిశీలిస్తుందనిముఖ్యమంత్రి తెలిపారు.

అమ్మకపు పన్నునుగూర్చి మాట్లాడుచు ప్రభుత్వానికి కొనుగోలుదారుల నుండి వసూలుఅగు పన్ను క్రమంగా వసూలుగుటకు వ్యాపారులు తోడ్పడిన సమస్యే తీరిపోతుందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ రామారావు స్వాగత ఉపన్యాసం

అంతకు ముందు సమాఖ్య అధ్యక్షులు శ్రీమాతెర రామారావుముఖ్యమంత్రికి స్వాగతం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను చట్టాన్ని చాలా వరకు మార్చాలని అభ్యర్థించారు. చట్టంవల్ల వ్యాపారులకుకలుగు యిబ్బందులు నన్నిటినిప్రభుత్వం తొలగించాలని ఆయనకోరారు.

ఈమధ్య విద్యుచ్ఛక్తి, బొగ్గునరఫరాను తగ్గించుటవల్ల తీవ్ర సమస్యలు తన్నమైనవని, ఈతగ్గింపును తక్షణమే తొలగించుకున్న ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనకపడగలదని ఆయన అన్నారు. విద్యుదుత్పాదన కేంద్రాలను ప్రయివేటు రంగంలో నేర్పాటు చేయుట కనుమతించాలని గూడా వారు కోరారు.

నూతన పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాలని యీవిషయములో ప్రభుత్వంతో వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు తప్పక సహకరిస్తారని ఆయన తెలిపారు.

సమ్మేళనాన్ని ప్రారంభించినతర్వాత ముఖ్యమంత్రి "ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికవాణిజ్యాలు" అను ప్రదర్శనమును కూడా ప్రారంభించారు ఈ ప్రదర్శన రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ యేర్పాటు చేసింది.

మగసంతానంపై పన్ను

రావల్పిండి, ఏప్రిల్ 20

ముల్తాన్ జిల్లా ఖానేవాల్ తహసీల్‌లో యీనెల పుత్రుని కన్నతండ్రి 2 రూపాయలు పన్ను చెల్లించాల్సిందే. తహసీల్ యూనియన్ కౌన్సిల్ లు యీ నిర్ణయం చేశాయి.

ప్రతివరునిపై 2రూపాయల వివాహ పన్ను, విందునేర్పాటు చేయువారిపై మరో రెండు రూపాయల పన్ను విధించుటకు నిర్ణయించబడింది.

ముగ్గురితో కూడిన ఎలక్టోరల్ కమిషన్

ఉత్తర రొడీషియాను దర్శించాలని కెన్నెత్ కౌండా అభ్యర్థన

న్యూయార్క్, ఏప్రిల్ 20

ముగ్గురితోకూడిన ఎలక్టోరల్ కమిషన్ బ్రిటిష్ న్యాయమూర్తి నాయకత్వాన ఉత్తర రొడీషియాను దర్శించాలని ఉత్తర రొడీషియా యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్సు పార్టీ అభిమతమని పార్టీనాయకుడు కెన్నెత్ కౌండా ఐక్యరాజ్యసమితి పలసవిధాన కమిటీకి తెలిపాడు.

తటస్థ దేశాల్ని ఎవరెంత గొప్పగా పెడదారి పట్టిస్తారన్నపోటీ కూడదని బ్రిటన్ వివరణ

జెనీవా, ఏప్రిల్ 20

అణ్వస్త్ర నిషేధ చర్చల ప్రతిష్టంభన తొలగింపునకు 8 తటస్థరాజ్యాలు ప్రతిపాదించిన పథకం రాజీపథకమని నేడు ఇండియా, రష్యా, బ్రిటన్‌లు అంగీకరించాయి. అయితే అమెరికా వాతావరణంలో అణ్వస్త్ర ప్రయోగాలు ప్రారంభిస్తే మాత్రం ఇక చర్చలు ఉండవని రష్యా ప్రతినిధి అన్నాడు.

తటస్థరాజ్యాల పథకం రాజీపథకమని పేర్కొన్న బ్రిటిష్ప్రతినిధి గాడ్‌బర్ అభిప్రాయంసరైనదేనని భారత ప్రతినిధివర్గ వాయకుడు ఆర్థర్ లాల్ అన్నారు. తటస్థదేశాలపథకం రష్యా, అమెరికా దేశాలు ప్రతిపాదించిన ప్రతిపాదనల క్రోడీకరణ ప్రాతిపదిక అని రష్యా అమెరికాలు తమ ప్రతిపాదనలనుండి వైదొలగవనిఆశిస్తున్నానని ఆర్థర్ లాల్ అన్నారు.

రష్యా ప్రతినిధి వెలెరిన్ జోరిన్ కూడా నేడు విలేఖరుల గోష్ఠిలో తటస్థరాజ్యాల పథకం రాజీపథకమని యీ పథకంవల్ల జెనీవా చర్చల పాథల్యానికి అవకాశాలు ప్రారంభమౌతున్నాయనీ తెలిపాడు. అయితే అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు తిరిగి ప్రారంభిస్తే మాత్రం యీ చర్చలకు తీరని దెబ్బ తగులుతుందని జోరిన్ హెచ్చరించాడు. తీరనిదెబ్బ అంటే ఏమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా "ఇక చర్చలంటూఉండవు అంతే" అని జోరిన్ జవాబిచ్చాడు. ఈ చర్చలు ఇక ఉండకపోవడం అణ్వస్త్ర నిషేధ సమస్యపైనా నిరాయుధీకరణ సమస్యపైనాఅని ఒక విలేఖరి అడుగగా ఆ విషయాన్ని రష్యా, జెనీవా సమావేశంలో పాల్గొంటున్న ఇతర రాజ్యాలూ తేలుస్తాయన్నాడు.

అమెరికాఅణ్వస్త్ర పరీక్షలు వాతావరణంలోప్రారంభిస్తే మూడురాజ్యాల అణ్వస్త్ర నిషేధపు ఒప్పందం సమావేశం నుండి రష్యావాకౌట్ జరువవచ్చునని జోరిన్ సమాధానాలకు కమ్యూనిస్టేతరవర్గాల ప్రతినిధులు వ్యాఖ్యానం చెప్పారు. జోరిన్ మాత్రం వాకౌట్ పదాన్ని గాని, కాయిఖాట్ పదాన్ని గాని వాడలేదు.

ఈ విలేఖరుల గోష్ఠిఅనంతరం నేడు జెనీవా మహాసభ సర్వసభ్య సమావేశం మొదలైంది అందులో అమెరికా ప్రతినిధి ఆర్థర్ లీన్ మాట్లాడుతూ చర్చల్లో పాల్గొడం ద్వారా రష్యా ప్రచారాన్ని కోరుతున్నదా ప్రగతిని కోరుతున్నదా స్పష్టంగా ప్రకటించాలని డిమాండుచేశాడు.

ప్రతిష్టంభన తొలగింపునకై చర్చలకు తటస్థరాజ్యాల పథకం ప్రాతిపదికకావచ్చునని నిన్న రష్యా అమెరికాలు ప్రమోదించిఉన్నాయి.

బ్రిటిష్ ప్రతినిధి గాడ్‌బర్ నేడు ప్రవంగిస్తూ రష్యా సజావుగా కొంత తిరుగుడువిధానం లేకుండా ప్రవర్తించడం లేదన్నాడు. తటస్థదేశాల్ని తప్పుదారి పట్టించడంలో ఎవరు తెలివిగలవారన్న అంశంపై పోటీ పడరాదన్నాడు.

బ్రిటన్-అమెరికాలు నిర్మించిన సరికొత్త క్షిపణిప్రయోగం

ఫ్లోరిడా, ఏప్రిల్ 20

బ్రిటన్, అమెరికాలు కలసి నిర్మించిన పైథాన్ బాలిస్టిక్ క్షిపణి నిన్న మొదటిసారిగా ప్రయోగింపబడింది ఈ ప్రయోగం విజయవంతంగా జరిగిందని అమెరికా విమానశాఖ పేర్కొన్నది. కాని క్షిపణి రెండవదశ విజయవంతం కాలేదని అధికార వర్గాల ద్వారా తెలిసింది

నిన్న ప్రయోగించిన క్షిపణి చాలా వరకు మంచి ఫలితాలనిచ్చిందని ప్రతిమాసం జరుగనున్న ప్రయోగాల పరంపరకు యిది ఒక విజయమనియే భావించాలని ఆ వర్గాలు తెలిపాయి.

రెండవదశలో క్షిపణి విడివడిందని, కాని అది ముందుకు ప్రయాణించిందీ లేనిదీ కొన్ని రోజుల వరకు తెలియదని విమానదళాధికారి ఒకరన్నారు.

ప్రయోగానికి పూర్వం విలేఖరులతో అధికారులు మాట్లాడుచు మొదటిదశ అనుకున్న రీతిగా జరిగిన విజయంగానే భావిస్తామన్నారు

రాష్ట్రారోగ్యశాఖ ఆధ్వర్యాన శ్రీ పాతాళ ఆంజనేయ దేవాలయము కామాటిపూర బెహూన్ దూద్ కి పులి ఆవరణములో 22వ తేదీ ఆదివారం సాయంత్రం 7 గంటలకు సినిమాలు ప్రదర్శింపబడుతాయి.

తప్పక అవ్యక్తుడుగా హైదరాబాద్ నగరం లోని ప్రముఖ వ్యాపారస్తుడు శ్రీ జయచంద్ డి. లోహాడే ఎన్నికయ్యారు. సీనియర్ ఉపాధ్యక్షుడుగా ఎం. ఏ కరీం ఎన్నికయ్యారు కూడ.

కార్యవర్గానికి యీరికువ 18 గురు ఎన్నుకోబడ్డారు: ఎస్. రామాచార్, ఎ. ఎన్. రాజగోపాల్, కె. సి. మెహతా, టోకర్షీలాల్ కపాడియా, వాసూదేవ కె. నాయక్, కె. ఆర్. పట్టాభిరాం, దావర్ హుస్సేన్ శాతీ, ఆర్. అమలోక్ చంద్, మహుందర్ దీనదయాల్, జి ఎం సురానా, శ్రీ ధరవామన్ నాయక్, ఆర్. ఎం. త్రివేదీ, పి. టి. పటేల్ 8 మంది ఉపాధ్యక్షులు, అర్హులు నిపుణులు; ఆంధ్ర సంస్థలనుండి ముగ్గురు ప్రతినిధులు కోఆప్ట్ చేసుకోబడుతారు.

తప్పనిసరి పరిస్థితులలోనే మున్సిపాల్టీల రద్దు

మునిసిపాలిటీలు అట్టి పరిస్థితులు ఏర్పడకుండా చేయాలని ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 20

'ప్రభుత్వానికి మునిసిపాల్టీల రద్దుచేయాలని ఎప్పుడూఉండదు. మునిసిపాలిటీల పాలనలో ఒడుదొడుకులుండి తప్పనిసరి అయితేనే ప్రభుత్వం అట్టిఅవకతవకల సర్దుబాటుకు చర్యతీసుకొని స్పెషల్ ఆఫీసర్ల నియమించాల్సి వస్తుంది' అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఛేంబర్ ఆఫ్ మున్సిపల్ చైర్‌మన్ గతసాయంత్రం ఇచ్చిన అల్పాహార విందు సందర్భంలో తెలిపారు.

తమ మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన ఈకొద్దికాలంలోనే విశాఖపట్టణము, భీమవరం మునిసిపాలిటీలరద్దు చేయాల్సి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ మునిసిపాలిటీల అధ్యక్షులు అట్టి అవాంఛనీయ పరిస్థితులు యేర్పడకుండా చూడవలసిన అవసరం ఉన్నదన్నారు.

ఈ సందర్భంలోనే ముఖ్యమంత్రి మునిసిపాలిటీలు చిత్తశుద్ధిగా రహితంగా ఏ కళాశాల భవనానికో లేక మరో సంస్థకో విశాలాలు ఇచ్చే పద్ధతిని విమర్శించారు. మునిసిపాలిటీల ప్రథమ కర్తవ్యం త్రాగు నీటి, విద్యుచ్ఛక్తి, మంచినీటి సరఫరా లాంటి ప్రాథమిక సమస్యల పరిష్కారం, మురికి పేటల బాగుచేయడం, ఇట్టి తమ కర్తవ్యఅంశాలవదలి విశాలాలు ఇస్తూ మరోవైపు ఆయాపట్టణాల ప్రజల సమస్యల అపరిష్కృతంగా అదే విధంగా ఉంచడము శోచనీయమని ముఖ్యమంత్రి అన్నారు.

తొలుత ఛేంబర్ ఆఫ్ మున్సిపల్ చైర్‌మన్ కార్యదర్శి శ్రీ కె. వరప్రసాదరావు ముఖ్యమంత్రికి, యితర మంత్రిమండలి సభ్యులకు పి సి సి. అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యకు స్వాగతము చెప్పారు. మునిసిపాలిటీల ఆదాయం బహుకొద్దిగా ఉన్నదని వీటికి వర్తకాన రాబడి అన్న పన్నేననీ అన్నదన్నును పెంచేందుకు వీలుగా మునిసిపాలిటీల చట్టాన్ని సవరించాల్సి ఉన్నదని మునిసిపల్ చట్ట నిర్మాణ సందర్భంలో ఛేంబర్ ప్రతినిధులను గూడా ప్రభుత్వము సంప్రదించడం జరుగుండగలదని అన్నారు.

రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ అలపాటి వెంకటామయ్య మాట్లాడుతూ గ్రామాలు మరియు పట్టణాల సమరీతిగా అభివృద్ధి పరచుటకు ప్రభుత్వము కృషిచేయుగలదని మునిసిపల్ పాలన పాలిగా పాగడానికి ప్రభుత్వం తో మునిసిపాలిటీలు సహకరించాలని, మునిసిపాలిటీలకు సంబంధించిన శాసనాల చేపేటప్పుడు ప్రభుత్వం ఛేంబర్ ప్రతినిధులతో గూడా సంప్రదించగలదని తెలిపారు.

(స్వ.వి)

ఓ.ఏ.ఎస్ అధినేత సలాన్ అరెస్టు

ఓరాన్ ప్రాంతాధిపతి రాడొవైట్, సలాన్ సహాయకుడు పెరాండీల పట్టుబడికూడ

అల్జీర్స్, ఏప్రిల్ 20

ఐరోపీయుల రహస్య సైనిక సంస్థ ఓ. ఏ. ఎస్. అధినాయకుడు మాజీ జనరల్ రావుల్ సలాన్ నేడు అరెస్టు చేయబడ్డాడు. ఓరాన్ ప్రాంతంలోని ఓ.ఏ.ఎస్. దళాల అధికారి మిరాస్లవ్ రాడొవైట్‌ను కూడా అరెస్టుచేశారు.

కెప్టెన్‌మార్క్‌గా పిలవబడేరాడొవైట్ (32) అల్జీర్స్ దక్షిణానగల సిదిబెల్ అబ్బాస్ నగరంలోని ఒక బార్‌లో ఉండగా అరెస్టయ్యాడు ఓ.ఏ.ఎస్.లో ఆతడు గత జూన్‌లోదేరి సెప్టెంబరులో అరెస్టయి ఒక అనువత్రి నుండి పారిపోయాడు కూడా. ఇటీవలగా అల్జీరియా ఒప్పందానికి వ్యతిరేకంగా సాగుతున్న అత్యాచారాలన్నీ రాడొవైట్ అధ్యక్షతనే సాగుతున్నాయి.

రావుల్ సలాన్ (62) ఇండోచీనాలో ప్రెంచిసైన్యాధిపతిగా అల్జీరియాలో ప్రభుత్వ ప్రతినిధి సేవాధిపతిగావనిచేసినవ్యక్తి 1961ఏప్రిల్ లో ఆతని విప్లవ చర్యలవల్ల ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ ఆతనిని బర్తరఫ్ చేశాడు. గతఅక్టోబరులో ఆతనివిరోధములోనేఆతనికి మరణశిక్ష విధించబడిఉంటికూడా. ఓ ఏ ఎస్. డిప్యూటీ అధినాయకుడు హోవ్ అరెస్టయి నెలరోజులుకూడా కాలేదు, వారంక్రితమే ఆతనికి ఉరిశిక్ష విధించారు. సలాన్‌తో పాటు ఆతని సహాయకుడు మాజీ కెప్టెన్ పెరాండీ కూడా ఈ ఉదయం అరెస్టయ్యాడు. కాగా ఇక ఓ. ఏ. ఎస్. నాయకులలో మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పాల్ గ్రాడీఒక్కడు పట్టుబడాల్సిఉన్నాడు. పోహోవ్ అరెస్టు అనంతరం ఆతని స్థానాన్ని గ్రాడీ ఆక్రమించాడు.

సలాన్ ఆతని సహాయకుడు పెరాండీలను ప్యారిస్ కుపంపిస్తున్నారని తెలుస్తున్నది.

రాష్ట్రవాణిజ్యపరిశ్రమల ఛేంబర్ల ఫెడరేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపరిశ్రమల ఛేంబర్ల ఫెడరేషన్ 1962-63 సంవత్సరపు అధ్యక్షులుగా శ్రీ కె. వరప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. ఎస్. రాజు, శ్రీ ఎ. ఎస్. రాజు, శ్రీ ఎ. ఎస్. రాజు,

కరీంనగర్ జిల్లాపరిషత్తు అధ్యక్ష ఎన్నిక

(మా. వి)

కరీంనగరు, ఏప్రిల్ 20

కరీంనగరు జిల్లాపరిషత్తు ఎన్నికలు యీనెల 28వ తేదీన జరుగవలసివున్నవి. కరీంనగరులోనున్న కాంగ్రెస్ వాదులు మూడు గ్రూపులుగా చీలిపోయినారు. ప్రతి గ్రూపు జిల్లాపరిషత్తులో తనకె ఎక్కువబలమున్నదని చెప్పుకొనుచున్నది. అధ్యక్ష స్థానానికి ప్రచారము అతిజోరుగా సాగుతున్నది. ముఖ్యముగా శ్రీ లక్ష్మీకాంతరావు, శ్రీ లక్ష్మీనరసింహారావు, శ్రీ చెన్నకేశవరెడ్డి పేర్లు వినబడుచున్నాయి. ఇండిపెండెంట్లుగా ఎన్నికయిన యం. ఎల్. ఏ శ్రీ యం. రాంగోపాల్ రెడ్డి పోటీ చేయుటకు నిశ్చయించుకున్నారు.

ఏప్రిల్ 22 వ తేదీన కాంగ్రెస్ పార్టీసమావేశము జరిగి అభ్యర్థిఎవరో నిర్ణయించ బడునని తెల్సినది.

నేను అత్యంత అభిమానంతో సిఫారసు చేయుచున్నాను.

మదన్‌గార్ కోత్వాల్
హైదరాబాద్ పోలీసు (సి.ఎ.ఆర్.)
(శ్రీ బి. వి. డి. ప్రసాదరావు)
ఇంగ్లీషు నుండి తర్జుమా.

ఇట్లు వ్రాయుచున్నారు. 1981 జూన్ 6 వ తేదీ డాక్టర్ లుఖ్మాన్ గారి (నేత్ర పరీక్షా నిపుణులు) చే నేత్ర పరీక్ష చేయించుకున్నాను. వీరు సికరవరచిన అద్దములు స్వీకరించితిని. వీరి పాండిత్యమును పరీక్షించుటకై, వీరి అధునాతన షోరూం జనరాల్ ఆప్టిషియన్, నిజాం షాహి రోడ్, హైదరాబాద్ చూచుట తటస్థించినది వీరి నేత్ర పరీక్ష సైంటిఫిక్ పద్ధతిగానుండుట ముదావహము. నేత్రపరీక్షానంతరము వారిచ్చిన అద్దములు చాకుచాల అనువుగా నున్నవి. ఎవరికైనను నేత్ర సంబంధ చికిత్స చేయించుకొనవలెనని యున్నచో తప్పక డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవ పొందగలరని గర్వముతో సిఫారసు చేయుచున్నాను. వీరికి ఇతోధిక ప్రఖ్యాతి, విజయము లభించుగాక యని కోరుచున్నాను.

సం॥ తేది 8-6-81

మీరును నేత్ర పరీక్షకు, కంటి అద్దములు పొందుటకు ప్రఖ్యాత నేత్రపరీక్షకుని సేవను పొందండి.

6 వ సంయుక్త వారము



తా: జమున, రమణమూర్తి, యస్. వి. రంగారావు, కన్నాంబ, వాగయ్య, రమణారెడ్డి, రాజశ్రీ.

దీపక్ మహల్
హైదరాబాద్
రాజేశ్వర్
నిజాంబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ - వరంగల్
— నవయుగ పిడుగులు.

6 వ సంయుక్త వారం
అమృత్‌కళా పిక్చర్స్
ఇద్దరు కొడుకులు
(తెలుగు)
తా: రామచంద్రన్, వి. సరోజాదేవి. కన్నాంబ.
సాగర్ - హైదరాబాద్
సెలెక్టు - బల్లారం
ఆటలు: 2-30, 6-00, 9-30.
రాజరాజేశ్వరి - వరంగల్
ఈస్టిండియా విడుదల.

శుభకృత్ సం॥ చైత్ర బ॥ పాడ్యమి ఉ 7-26 స్వాతి ఉ 9-8 వ వ 8-1 మొ: 4.49 వరకు (శాలివాహన శకము: 1-2-1884) 21-4-1982 శనివారము

"మనుజులహరించి బాంధవజనమునశోకంబుఁజూడఁజాలుదునెతపంబునకేఁగెదసదయంబుగననుజ్ఞసేయంగవలయునని ప్రణమిల్లెన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

21 ఏప్రిల్ 1982

శనివారము

రైల్వే బడ్జెటు

మొన్న రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగు పార్లమెంటుకు 1982 - 83 సంవత్సరపు రైల్వేబడ్జెటును సమర్పించారు. సర్దార్ స్వర్ణసింగు రైల్వేశాఖను స్వీకరించిన తరువాత ప్రవేశపెట్టిన మొదటి బడ్జెటు యిది. ఈ బడ్జెటులో ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించే క్రొత్త సంగతులు కానీ, అనుకోని ప్రతిపాదనలుగానీ దాదాపుగా యేమీలేవు. చాలా రోజులనుండి రైల్వే టికెటు రేట్లు పెరుగగలవని ప్రజలు ఆందోళన పడుచునేయున్నారు. ప్రజల అనుమానాలు, ఆందోళనలు నిజమయినవని యిప్పుడు సమర్పించిన రైల్వేబడ్జెటు వలన స్పష్టమగుచున్నది. ఇందులో ప్రతిపాదించబడిన రైల్వేటికెటు రేట్లు, రవాణాచార్జీల హెచ్చింపు వలన రైల్వేశాఖకు సంవత్సరములో 41 కోట్ల రూపాయల అదనపు ఆదాయము లభ్యము కాగలదని అంచనా. రైల్వే టికెటురేట్లలో, రవాణా చార్జీలలో హెచ్చింపు జూలై ఒకటవ తేదీనుండి అమలులోనికి రాగలదు. ఈరేట్ల హెచ్చింపు ఒక లెక్కలోనిది కాదని, ప్రజలపై భారముగా పరిణమించదని రైల్వేబోర్డు ఉన్నతాధికారులు భావించుచున్నారు. అయితే రైల్వేబోర్డువారి అభిప్రాయాలతో చాలామంది యేకీభవించలేరని చెప్పవచ్చును.

సర్దార్ స్వర్ణసింగు సమర్పించిన రైల్వే బడ్జెటులోని ప్రతిపాదనలకు దేశములో యేకగ్రీవ హర్షామోదాలు లభించవు. సంతోషముతో సామాన్యప్రజలు యీ ప్రతిపాదనలను సమర్థించలేరు. ఇప్పటి ప్రతిపాదనల ప్రకారము రైల్వేరేట్లలో హెచ్చింపు ఒక నయాపైసా కావచ్చును; రెండు పైసలు కావచ్చును; యెంతైనా కావచ్చును. కాని సమస్య యెన్ని నయాపైసలు అన్నదికాదు. నేటి ఆర్థిక పరిస్థితిలో యేమాత్రము హెచ్చింపైనా సామాన్యునికి భారముగానే తయారయి క్రుంగదీయగలదు. రైల్వేబోర్డువారు రేట్ల హెచ్చింపును సమర్థించుకొన్న తీరు సామాన్యునికి సంతృప్తిని కలిగించజాలదు. రైల్వేశాఖలో సిబ్బంది వ్యయం, నిర్వహణ వ్యయం పెరిగిందిగనుక రేట్ల హెచ్చింపు తద్వారా అదనపు ఆదాయం అవసరమయినదని రైల్వేశాఖవారి వాదన. అంతేకాని రైలు ప్రయాణీకుల కష్టనష్టములను రైల్వే మంత్రాంగము గమనించుచున్నదా? గమనించికూడా చేతులు నుడుచుకొని కూర్చుంటున్నారా? ఎన్నడయినా యేమూడవ తరగతి రైలు ప్రయాణీకుడైనా సుఖంగా ప్రయాణము చేయగలిగిన ఉదాహరణ ఉన్నదా అని మా సందేహము. రైళ్లలో రద్దీని గురించి మాటలలో వర్ణించలేము. సీట్ల సంఖ్య మాత్రము యెన్నడూ పెరుగదు. కొత్తరైల్వే లైనులను గురించికాని, ఉన్న రైలు మార్గాలపై అదనపు రైళ్ళను గురించిగాని ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రమువారు కలలో గూడ ఊహించుటకు అవకాశములేదు. ఇక ఉన్న సీట్లలో ధనవంతులకు, అధికారులకు, పరిపాలకులకు రిజర్వేషన్స్ కోకొల్లలు. సామాన్యుడు కళ్ళుమూసుకొని పెరుగుతున్న రేట్లను గురించి నోరువిప్పకుండా సకల అవస్థలు పడవలసినదేకాని వేరు దారి లేకుండా ఉన్నది. మన రైళ్ళ రాకపోకలను గురించి చెప్పుకోవలసిన ప్రత్యేకత మరొకటి ఉన్నది; యేవొక్కరైలు సమయానికి నడవదు. గంటలకొద్దీ ఆలస్యము. రైళ్ళ రాకపోకలను గురించి, గంటలకొద్దీ జరుగుచున్న ఆలస్యాన్ని గురించి ప్రజలు వింతగా కథలు చెప్పుకోవడము మామూలై పోయినది. రైల్వేశాఖవారు కేవలము రేట్లను పెంచడమే తమ పని అనుకోకుండా సామాన్య ప్రజల సాధక బాధకాలను గూడ గుర్తించవలసిన అవసరమున్నది.

రెయిలువేశాఖలోని అవకతవకలను వేలుపెట్టి చూపినంత మాత్రమున అభివృద్ధి అసలే జరుగుచులేదని మా అభిప్రాయముకాదు. రెయిలు మార్గాలయందు ప్రపంచములో మన దేశము నాలుగవ స్థానము ఆక్రమించుచున్నది. మన పంచవర్షప్రణాళికల విజయానికి, దేశపారిశ్రామికీకరణకు రెయిలు వేలు మిక్కిలిగా తోడ్పడుచున్నవి. అయితే రెయిలువేశాఖ విస్తరణతోపాటు అవకతవకలు, అసమర్థతకూడ పెచ్చుపెరుగుచున్నవి. సమానమైన నిష్పత్తితో రెయిలువేపాకర్యాలు ప్రజలకు అందుటలేదు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలపై రెయిలువేశాఖ చిన్న చూపు చూచుచున్నది. మన రాష్ట్రానికి ప్రత్యేక రెయిలువే మండలపు ఆవశ్యకతను రెయిలువే శాఖ గుర్తించుటలేదు. సామాన్య ప్రజల అవసరాలను, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని రెయిలువే శాఖ దృష్టిలో ఉంచుకొనగలదని విశ్వసించుచున్నాము. అప్పుడే దేశ సంపద సమానమైన నిష్పత్తిలో వినియోగమయి మన సామ్యవాద సూత్రాలకు సార్థక్యము లభించగలదు.

— —

నిజామాబాద్ స్టేషన్‌లో షెడ్ల ఆవశ్యకత

(మా విలేఖరి)

నిజామాబాదు, ఏప్రిల్ 20

నిజామాబాదు రైల్వే స్టేషన్ నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలకు కూడలి. సుమారు రోజుకు వెయ్యిమంది యీ స్టేషన్ ద్వారా ప్రయాణము చేస్తుంటారు. స్టేషనులో మూత్రశాలలు, బాత్ రూమ్‌లు పరిశుభ్రముగాలేవు. స్టేషన్ ప్లేట్ ఫారంపైన షెడ్ లేక వర్షాశాలము, వేసవి శాలములో ప్రయాణీకుల కష్టములు చెప్పేలేదు. స్టేషన్ ప్లేట్ ఫారం పైన రేకుల షెడ్‌ను నిర్మించి ప్రజలకు సౌకర్యాలను కలుగజేయాలని రైల్వేఅధికారులను స్థానిక ప్రజలు కోరుచున్నారు.

ఆసియా, ఆఫ్రికా విద్యార్థి సంఘం

అంతర్జాతీయ సహకార ఉద్యమంలో ఐదేళ్ళ అభ్యుదయం

గాటింజన్, ఏప్రిల్ 20

గాటింజన్ నగరములో నున్న ఆసియా, ఆఫ్రికా విద్యార్థి సంఘంలో నేడు ఇరవైనాలుగు దేశాలకు చెందిన 250 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘము ఐదవ వార్షికోత్సవము ఇటీవలనే జరిగింది.

ఆసియా-ఆఫ్రికా విద్యార్థిసంఘము ఉన్నతమైన ఆశయాలతో ప్రారంభించబడినది. భిన్న దేశాలకు చెందినవారు పరస్పరము అర్థము చేసుకొని మెలగుట, వారి సంస్కృతి సంప్రదాయాల్ని పెంపొందించుకొనుట వంటి ఉదాత్తమైన ఆదర్శాలు ఈ సంఘపు నియామావళిలో కలవు.

ఈ ఉదాత్త ఆశయాల్ని అనుభవంలోనికి తేవడానికి తీవ్ర కృషిచేసి ఈ సంఘం విజయము సాధించింది. ప్రభుత్వముకూడ ఈ సంఘము సాధించిన విజయాన్ని గుర్తించింది. ఈ సంఘ కార్యకర్తలు ఇండియా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఈజిప్టు. జర్మనీ గాటింజన్ విశ్వవిద్యాలయ మన్నన లందుకున్నారు.

ఈ సంఘము 1981-82 సంవత్సరములో అమలు జరపడానికై ఒక తక్కన్ని కార్యక్రమము రూపొందించారు "రేటి ఆసియా-ఆఫ్రికా దేశాలలో కుటుంబ వ్యవస్థ" క్రీస్తుతర్వాత రెండవ శతాబ్దము రోము ఆసియా దేశాల పరిస్థితి. "ఆఫ్రికాలో అభివృద్ధి ప్రణాళికా సమస్యలు" "ఆధునిక పారిశ్రామిక పారస్వతము", "మానవ శాస్త్ర పరిశోధనలో ఫిల్మల ఆవశ్యకత" అను వివిధ విషయాలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు.

—...

ఇంతవరకు 2,50,000 మంది చూచిన సర్కరామ

తెనాలి నివాసిని శ్రీమతి హైమవతికి బహుమతి

మద్రాసు, ఏప్రిల్ 20

తెనాలినుంచి మద్రాసు చూడటానికి వచ్చి సర్కరామ సందర్శించిన 2,50,000 వ ప్రేక్షకురాలు అయిన శ్రీమతి హైమవతికి "వర్ల్డు అల్మనకు-1982" పుస్తకము బహూకరించబడింది - ఈపుస్తకాన్ని న్యూయార్క్ వర్ల్డు-టెలిగ్రామ్ అండ్ సన్ వారి ప్రచురణ.

సర్కరామ మేనేజరు శ్రీ రిచర్డు ఎల్. సిమ్సన్ ఈ గ్రంథాన్ని శ్రీమతి హైమవతికి బహూకరించారు.

ఈ 2,50,000 వ ప్రేక్షకురాలిని సిమ్సన్ దంపతులు గేటుదగ్గర ఆహ్వానించారు.

వాల్టుడిస్నీ సృష్టి అయిన, సర్కరామ ప్రదర్శనము మద్రాసులో గత ఆదివారంనుంచి వాల్గవ వారములో ప్రవేశించింది. మే 6 వ తేదీ వరకు ఇది ప్రదర్శించబడుతుంది.

...—

బ్రిటన్ నౌక 'దారా' ప్రమాదం

బాంబు ప్రేలుటవల్లే సంభవించిందని విచారణా సంఘం నివేదిక

లండన్, ఏప్రిల్ 20

గత ఏప్రిల్‌లో పర్షియన్ జలసంధిలో బ్రిటిష్ నౌక "దారా"కు జరిగిన ప్రమాద కారణాల విచారణ పూర్తయింది. దారాకు నిప్పంటి మునిగిపోవుటవల్ల 286 మంది మరణించారు. నౌకకు ప్రమాదం కల్గించాలను ఉద్దేశంతో అందుంచబడిన ఒక బాంబు ప్రేలి నిప్పంటుకొని నౌక మునిగిపోయిందని విచారణా సంఘ నివేదికలో వెల్లడించబడింది.

చాలామట్టుకు భారతీయులు, పాకిస్తానీయులు, అమెరికన్లు, బ్రిటన్లు, అరబ్ దేశవాసులతోనే యీ నౌక కూడియుండింది మొత్తం 819 గురు ప్రయాణీకులతో నిది ఓమన్ పర్యాన రేవునుండి లొంబాయికి వస్తుండగా మధ్యలో ప్రమాదం సంభవించింది.

.....

అండమాన్ పోలీసు కాల్పులపై విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

గతవారం అండమాన్ దీవులలో పోలీసుజరిపిన కాల్పులపై విచారణ జరిపించాలని నిన్న లోకసభలో ప్రతిపక్ష సభ్యులు కోరగా దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అంగీకరించారు. మహా రాష్ట్రానుండి ఒక వ్యాయశాఖాధికారిని విచారణార్థం అండమన్నట్లు కూడ ఆయన తెలిపారు.

అంతకుముందు పోలీసు కాల్పులకు దారితీసిన కారణాలను మంత్రి వివరించారు. కాలా సమాచార ప్రకారం పరిస్థితి అదుపులోకి వచ్చిందని కూడ వారు తెలిపారు.

'అనవసరంగా సేనను సాహసకృత్యాలకు దింపను'

మద్రాసులో శ్రీ మీనన్ ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 20

అనవసరముగా మన సేనలకు అపాయము కలిగించే చర్యలకు వేసికీ దిగనని భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గతరాత్రి యిచట ప్రకటించారు.

మనతో ఆయుధాలుండి, మన దేశ రక్షణకు ముప్పువాటిల్లే పరిస్థితిలో యే చర్యనయినా తీసుకొనుటకు సానాసిస్తామని, అట్టి పరిస్థితిలో యే ప్రభుత్వమైనా చర్యతీసుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు

శ్రీ మీనన్ గౌరవార్థం ఏర్పాటు చేయబడిన విందులో నిన్న ప్రసంగించారు. చైనా, పాక్ దురాక్రమణలను ప్రస్తావించి మనము చైనా నెత్తి మింగగలమో అది మనసంతకన్నా అధికముగా మ్రింగజాలదని, దురాక్రమణ పిల్లలాటకాదని, రెండు దేశాలకు సంబంధించిన గొప్ప సమస్య అని ఆయన అన్నారు.

భారతదేశము స్వాతంత్ర్యము పొంది 15 సంవత్సరాలయింది- ఈ కాలములో మొదటి 10 యేండ్లు ఒక దేశము (పాక్)తోను ఆ తర్వాత రెండుదేశాల (పాక్- చైనా) తోను దురాక్రమణకు గురైందని, అయినా యుద్ధానికి దారితీసే చర్యలకు మనము దిగేదిలేదని, కాని మనపై బలప్రయోగము జరిగిన పూరకుండేది లేదని మీనన్ చెప్పారు

ఏదో ఒక వ్యక్తి లేక సత్రిక విమర్శలకు భయపడేదిలేదని, దేశరక్షణకయి అవసరమైన చర్యతీసుకొనుటకు వెనుకాడేది లేదని, ఒకవ్యక్తి గౌరవమున కన్నా దేశరక్షణ ప్రధానమని ఆయన చెప్పారు.

5800 మైళ్ళ భూసరిహద్దు, 8800 మైళ్ళు సముద్రసరిహద్దుగల భారత దేశ రక్షణకు భారతీయుల సమైక్యతే ముఖ్యమని మీనన్ ఉద్ఘాటించారు. భారతదేశ విదేశ విధానాన్ని గూర్చి మాట్లాడుచూ చైనాతో ప్రభుత్వం ప్రపంచశాంతికయి కృషిచేయుచున్నదని ఆయన అన్నారు. నిరాయుధీకరణను ప్రస్తావించి "శాంతి లేక సర్వవినాశనము" పరిస్థితిలోకి ప్రపంచము వచ్చిందన్నారు. జాతీయ సమైక్యత విషయాన్ని గురించి మాట్లాడుచూ సాధారణసమైక్యత రాష్ట్రము, భాష లేక వర్గములకన్నా ప్రధానమన్నారు. కాంగ్రెసు విధానాలు తప్పక అమలు జరుగుతాయని వ్యక్తిగత ప్రయోజనాలకు అవి బలి కావని శ్రీ మీనన్ తెలిపారు.

...—

బర్మాలో విదేశీ సాంస్కృతిక సంస్థలు

కార్యకలాపాలను తగ్గించాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు అనధికార వార్త

రంగూన్, ఏప్రిల్ 20

గత మాసం సైనిక తిరుగుబాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బర్మా నూతన ప్రభుత్వం బర్మాలో విదేశీ సాంస్కృతిక సంస్థల కార్యకలాపాలను తగ్గించుటకు నిర్ణయించిందని తెలిసింది ఈ విషయంలో అధికార ప్రకటన మాత్రం జరుగలేదు విదేశీ ప్రభుత్వాలతో బర్మా కుదుర్చుకున్న ఒడంబడికల క్రింద సాంస్కృతికసంస్థలకై విదేశీ సహాయాన్ని పొందగూడదని నిర్ణయమయిందట ప్రభుత్వేతరసంస్థలు ఫోర్డుఫౌండేషన్, ఆసియాఫౌండేషన్, బ్రిటిష్ కౌన్సిల్‌కు కార్యకలాపాలు తగ్గించాల్సిందిగా ఇదివరకే తెల్పబడింది ఈసంస్థలకుచెందిన కొందరు ఉపాధ్యాయులు ఇదివరకే వెళ్ళిపోయారు. మరి కొందరు ఇంతలో వెళ్ళుతారు బర్మా ప్రభుత్వం తలపెట్టిన చర్య పై సంస్థలకు వ్యతిరేకముగానేనని పశ్చిమ రాయబారవర్గాలు అభిప్రాయపడినవి.

— —

మెహదీ నవాజ్ జంగ్ చేబాలికల పాలిటెక్నిక్ సందర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 20

గుజరాత్ గవర్నర్ నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ నిన్న బాలికల పాలిటెక్నిక్‌ను సందర్శించారు.

కేంద్ర లలిత కళా అకాడమీ సభ్యులుకూడ గవర్నర్‌తోపాటు పాలిటెక్నిక్‌ను దర్శించారు. ఈ సభ్యులు అకాడమీ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో పాల్గొనేందుకై యిచటికి వచ్చారు.

—...

అల్జీరియా అల్లరులందు 25 గురి మృతి

అల్జీయర్స్, ఏప్రిల్ 20

నిన్నటి అల్జీరియా అల్లరులలో కనీసం 25 గురు చనిపోయారని 86 గురు గాయపడ్డారని తెలిసింది. చనిపోయిన వారిలో 21 మంది. గాయపడినవారిలో 80 మంది ముస్లిములు ఉన్నారట.

ఆత్మీయతనుఅభివ్యక్తం చేసే రచన

శాశ్వతమైనదని శ్రీ పిల్లలమర్రి హనుమంతరావు ఉద్ఘాటన

గొడవర్రు, ఏప్రిల్ 20

తెనాలి తాలూకా గొడవర్రు గ్రామంలో ఈమధ్య కవిమిత్రమండలి యామామాన్య ఆంధ్రులవారి భవనములో అత్యంత వైభవంగా సాహిత్యాచార్య శ్రీ పిల్లలమర్రి వారికి సన్మానము జరిగింది.

సాహిత్యరత్న పిళిపాటి సూర్యనారాయణశాస్త్రి (ఎ. సి కళాశాల. హిందీ అధ్యాపకులు) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

శ్రీ చివుకుల సీతారామశర్మగారు సరస్వతీస్తవం చేశారు. అధ్యక్షులు తమ తొలిపలుకులలో ఇలా అన్నారు.

"వివిధ సాహిత్య ప్రక్రియలలో ఉత్తమకావ్యాలనుప్రసాదించి అపారకృషి సల్పిన భారతదేశ తనయులు శ్రీ పిల్లలమర్రి వారికి సన్మానము జరగడం సాహిత్యలోకానికే మురిపెమును గూర్చుచున్నది. ఆంధ్రదేశం పలు మూలలా పర్యటించి సర్వజనుల ఆదరాభిమానాల్ని చూరగొన్న వక్తలు విద్వన్మణులు వారు ఆంధ్రసాహిత్య అర్థ...కి మహోత్తమ కర్ణధారులు పిల్లలమర్రి వారు. సహృదయ వాఙ్మయశోభులుగా ప్రాచీనఅధునాతన కవి కావ్య హృదయముల ప్రవేశించి రసగ్రంథులను విప్పి సాహిత్య సౌరభముల వెదజల్లిన రసజ్ఞ శిఖామణులు హనుమంతరావుగారు. ఆయన కవి, గేయకర్త, నాటక నిర్మాత, వక్త విమర్శకోత్తముడు. విశాఖా సంపాదనములో సాహిత్య సంస్థల స్థాపనములో సమున్నతపాంచి యువ కవి లోకానికి దోహదం కల్పించిన మహోదారుడాయన. ఆధునికాంధ్ర చరిత్రలో ఆయన శంఖునలోయిటవలన తీర్థమయినది" సాహిత్య సంబంధమైన వచన రచన చేస్తున్నప్పుడు శ్రీ పిల్లలమర్రి ఒక ప్రవక్తలాగా ఉపన్యాసకుడు వలె గంభీరంగా పటిష్ఠంగా పలుకుతారు అని వారి నిర్వచనాలు ఉత్తర కాలములో సాహిత్య విద్యార్థులు ఉల్లేఖించుకొనదగినవని, ప్రామాణికత్వంగలవని, సహారంజకంగామాను ఉదాత్తంగామాను, ఉపన్యసింపగల కొద్దిమంది సాహిత్యవేత్తలలో శ్రీ పిల్లలమర్రి గణనీయులని చివుకుల సీతారామశర్మగారు ప్రశంసించారు.

సాహిత్యాచార్యులు సమ్మానానికి సమాధానం సముచితంగా యిచ్చారు. శ్రీ పిల్లలమర్రివారు ప్రసంగిస్తూ "యిలాంటి అభిమానం అపూర్వం. ఒకరి మెప్పును ఆశించిగానీ మరొకరి దూషణకు జంకిగానీ సాహిత్యకృషి చేయటం నామతంగాదు. శారదాదేవి ఢోలా యెప్పుడు నాచేత పలికిస్తే ఇలా అప్పుడు జాగితమంగల కళం పెట్టినవాణ్ణి" అంటూ శారదాస్తవం చేశారు. నాకీజన్మను ప్రసాదించిన వాతల్లి పుణ్యవతి. ఆమె తీరిక సమయాల్లో నాచేత కావ్యాలు పురాణాలు, చదివించుకొని ఆనందించడంవల్ల నాలోంత సాహిత్యవాసన సంక్రమించింది చిన్నతనాన. సన్నిధానం వారి సన్నిధి తరువాతి కాలాన సాహిత్యానికి సన్నిహితం చేసింది. ఆపిమ్మట కుటుంబంటివారి సంబంధం నన్ను సాహిత్యంతో గాఢంగా కట్టివేసింది. ఆధార్య పిగళి ఆత్మీయత నాపై ప్రభావం చేసింది. నాకి తవిమర్శనా పాటవం కలుగజేసికొన్నాను. బాల్లేలు, ఆర్నాల్డు రామచంద్రశుక్లాలాంటి మహోన్నతుల రచనలు కారణాలు మీకు చేసిన యీ సమ్మానం ఇతోధిక సాహిత్య కృషి చేయడానికి ఒక ప్రోత్సాహాన్ని యిచ్చేదిగా సంభావిస్తున్నాను." అన్నారు.

సభ్యుల కోరికపై రామాయణంలోని సీతాకళ్యాణ ఘట్టాన్ని స్వీయ కావ్యగానం గ్రామ్యలాగా శ్రీ పిల్లలమర్రి కవి ఒకరించి సదస్యులను ఆనందంలో ముంచెత్తారు.

సదస్యులకు చందన తాంబూలములు సమర్పింపబడినవి.

శ్రీ చివుకుల సీతారామశర్మగారు వందన సమర్పణ చేశారు.

—...

ఢాకావిద్యార్థుల సమ్మెసమాప్తి

తమ కోర్కెలు నెరవేరకున్న పరీక్షలకు హాజరు కాగూడదని తీర్మానం

ఢాకా, ఏప్రిల్ 20

ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు 8 రోజుల సమ్మె మొన్నటితో ముగిసింది. గత సోమవారం పరిస్థితి సందర్భంగా యిద్దరు విద్యార్థుల పట్ల జారీచేసిన రెస్టిక్షన్ ప్రకటనను ఉపసంహరించాలని తమ కోర్కెలను వారన్నట్లో పరీక్షలలో పాల్గొనగూడదని విద్యార్థులు తీర్మానించారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘ వార్షిక సభలు

మే 21 నుండి 23 వరకు హైదరాబాదులో

హైదరాబాదు, ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ నాన్‌గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వార్షిక సభలు హైదరాబాదులో మే 21 వ తేదీనుండి 23 వ తేదీ వరకు జరుగుతవి. వీటికి ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవము చేస్తారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. వి. పాయ్ ఈ సభల సందర్భములో జరిగేగోష్ఠిని ప్రారంభిస్తారు. ఈ సభలకు రాష్ట్రపు అన్ని ప్రాంతాలనుండి ప్రతినిధులు మాత్రమేకాక పొరుగు రాష్ట్రాల ఎన్ జి ఓ ల సంఘాలనుండి సౌభ్రాత్ర ప్రతినిధులు వస్తారు. ఈసభల సందర్భముగా ఒక విశేష సంచిక ప్రచురింపబడుతుంది

"ప్రభుత్వ కార్యాలయాలలో పని విధానాలు-వాని సంస్కరణ పునర్నిర్మాణము" అను అంశముపై తర్కాగోష్ఠి ఈసభల సందర్భముగా ఏర్పరచబడుతున్నది. పని పద్ధతులపై అవగాహన కలవారంతా వ్యాసాన్ని వ్రాయవచ్చు. ఉత్తమ వ్యాసానికి రు. 116 బహూకరింపబడుతవి. వ్యాసాల రూపములో వచ్చే సలహాలన్నీ వర్గీకరింపబడి సెమినార్‌లో చర్చింపబడుతవి.

— —

రేవుల అభివృద్ధికి పథకం

ప్రభుత్వ పరిశీలనలోవుందని శ్రీ మీర్ అహమదుఅలీఖాన్ వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న రేవులన్నిటిని అభివృద్ధిపరచుటకు ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వము పరిశీలిస్తున్నదని రవాణాలు, రహదార్ల మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నిన్న యిచట విలేఖరులకు తెలిపారు.

కాకినాడ, మచిలీపట్టణము రేవులు కూడా యీ పథకము క్రింద అభివృద్ధి పరచబడతాయట. పథకాన్ని మాజీ మంత్రివర్గము రూపొందించింది. కాని తుది నిర్ణయము గైకొనలేదు. ప్రస్తుత మంత్రివర్గంతరలో అంత్యనిర్ణయంతేసి పథకాన్నమలు పరచుటకు పూనుకుంటుందని మంత్రి తెలిపారు.

భద్రాచలం దగ్గర గోదావరిపై నిర్మించబడుచున్న వంతెన పని 1983 వరకు పూర్తిఅయ్యేట్లు లేదని. కాని 84 వరకు తప్పక పూర్తవుతుందని. రంగాపురం దగ్గర కృష్ణా వంతెన జూన్ 1983 లో పూర్తిఅవుతుందని. వంతెన నిర్మాణానంతరము హైదరాబాదు-కర్నూలులకు సహజసరి మార్గ మేర్పడుతుందని మంత్రి తెలిపారు దీనికి మొత్తము 66 లక్షలు ఖర్చు అవుతుంది.

భద్రాచలంలో యాత్రికుల సౌకర్యార్థము అదనపు భవనాలు నిర్మింపబడుతాయని కూడా వారన్నారు.

...—

రష్యాపై దాడిచేయాలని యిప్పటికీ పశ్చిమ దేశాలకున్నదట

కాని రష్యాశక్తిని చూచి వెనకాడుచున్నవని కృశ్చేవ్

మాస్కో, ఏప్రిల్ 20

పశ్చిమ దేశాలకు సోవియట్ రష్యాపై దాడిజరపు ఉద్దేశముందని రష్యాప్రధాని కృశ్చేవు నిన్న తీవ్రముగా విమర్శించారు.

రష్యా యువక కమ్యూనిస్టు లీగ్ కాంగ్రెస్ సమావేశములో కృశ్చేవు ఉపన్యసిస్తూ పశ్చిమదేశాలు రష్యాపై దాడిచేయ ఉద్దేశాన్ని యెప్పుడూ విడనాడలేదని కాని యిప్పుడు అదంత సులభమైన పనికాదని అన్నారు.

రష్యాశక్తికి యీ దేశాలు భయపడి వెనకకు తగ్గుచున్నాయని. కమ్యూనిస్టు ఉద్యమము రోజురోజుకు విజయాన్ని సాధిస్తున్నదని, యీఉద్యమము ప్రపంచ వ్యాప్తినందుటను యెవరూ అడ్డగించలేరని కృశ్చేవు అన్నాడు.

— —

పోర్చుగీసు కాందిశీకుల విచారణకు సమితి

ప్రత్యేక కమిటీ

మే మొదటివారంలో ఆఫ్రికా ప్రయాణం

న్యూయార్క్, ఏప్రిల్ 20

పోర్చుగీసు వలసలనుగూర్చి విచారించుటకు ఐక్యరాజ్యసమితి యేర్పాటు చేసిన ప్రత్యేకకమిటీ మే 3 నుండి మే 8 లోగా ఆఫ్రికాకు బయలుదేరుతుంది పోర్చుగీసు వలసలనుండి ఆఫ్రికాకు వచ్చిన కాందిశీకుల కష్టనష్టములను యీ ప్రత్యేక కమిటీ విచారిస్తుంది.

మ్యూనిక్‌లో పెద్ద ఆసుపత్రి భవనం

బవేరియా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్మాణం

మ్యూనిక్ (జాడ్), ఏప్రిల్ 20

బవేరియా రాష్ట్రంలో ఇదివరకెన్నడు కనివినిఎరుగని బ్రహ్మాండమైన భవననిర్మాణానికి ఇటీవలనే శంకుస్థాపన జరిగింది. ఈ భవనం ఆసుపత్రికయి వినియోగింపబడుతుంది. నిర్మాణానికి పదేండ్లు పడుతుంది. ఈ వైద్యకేంద్రం ప్రపంచ వైద్యకేంద్రాలన్నిటికి ఆదర్శప్రాయంగా ఏర్పడేటట్లు పథకాన్ని తీర్చిదిద్దుతున్నారు.

ఈ అత్యాధునాతన ప్రజారోగ్య కేంద్ర భవన నిర్మాణానికి నలభై కోట్లు డచ్‌మార్కులు ఖర్చు గునని అంచనా భవన విస్తీర్ణం 0 కిలోమీటర్లు. వైద్యచికిత్సకు సంబంధించిన అన్నిశాఖలకు ప్రత్యేక వసతులతో విడికేంద్రములు రూపొందించబడతాయి. ఒక అంతస్థు మాత్రమే కలిగిన రెండు ప్రధాన భవనాలు 8,000 మంది రోగులకు సరిపడ వసతి కల్పిస్తాయి. ఈ ప్రధాన భవనాలకు ఇరుప్రక్కల ప్రత్యేక చికిత్సశాఖలుంటాయి. శస్త్రచికిత్సశాఖ సర్వ పరికర సమన్వితమై ఇరవై వాలుగు శస్త్రమందిరా (ఆపరేషన్ థియేటర్లు)లతో అలరారును. ఈ కేంద్

వివాహములకు-కొత్త స్టాక్

NB CLOTH MERCHANT

బనారస్ · బెంగళూరు · కంచి · గద్వాల్

చీరలు

బ్లౌజు బట్టలు

సూటింగ్, షర్టింగ్, మరియు మిల్లు బట్టలు

నీలకంఠం బాలకిష్టయ్య

చేనేత బట్టల దుకాణం

కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్.ఆంధ్ర.

A.A

దయచేసి దర్శించండి

గొప్ప వేలం అమ్మకం

మూసా బిల్డింగ్, అబిడ్స్ రోడ్, హైదరాబాద్‌నందు

22-4-1962 ఆదివారం ఉ॥ 10-00 కు

హైదరాబాద్ ప్రముఖ నవాబులు. సేకరించిన విలువైన వస్తువులు.

క్యూరియోస్, పూర్వపు చైనా, ఫ్రెంచి మరియు ఇస్తంబుల్ వాసెస్, కంచు, పాలరాయి విగ్రహములు. ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, గ్లాస్ వేర్, ఇ. పి. వేర్, ఫ్రెంచి మరియు ఓస్టర్స్ చాందిలీలు, క్యాస్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, విద్యుత్ పంఖాలు, ఫ్రిజిడైర్, మేలైన రకముల అనేక అలంకరణ వస్తువులు.

నేడు తనిఖీ రేపు ఉ॥ 10-00 గం. వేలం.

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ప్రభుత్వ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్

బ్రాంచి: మూసా బిల్డింగ్, అబిడ్ రోడ్. ఫోన్: 4849

సెంట్రల్ రైల్వే టెండర్

ఈ దిగువ బోట్ ఏజన్సీల విషయమై సీలువేయబడిన టెండర్లను 24-5-1962 మధ్యాహ్నం 3 గంటల వరకు విక్టోరియా టెర్మినస్ లోని సెంట్రల్ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు స్వీకరిస్తారు.

బోట్ ఏజన్సీ పేరు	సర్వింగ్ స్టేషన్	బోట్ ఏజన్సీ ద్వారా నిర్వహింపబడే ట్రాఫిక్
బొంబాయి డివిజన్		
ఖండ్వా	కల్యాణ్	గుడ్స్, పార్సిళ్లు
షోలాపూర్ డివిజన్		
నారాయణపేట రోడ్	నారాయణపేట రోడ్	గుడ్స్, పార్సిళ్లు
సికింద్రాబాద్ డివిజన్		
నారాయణపేట రోడ్	దేవరకదిర	గుడ్స్, పార్సిళ్లు
మన్వత్ రోడ్	మన్వత్ రోడ్	గుడ్స్, పార్సిళ్లు
మెదక్	అక్కన్నపేట్	గుడ్స్,
దేగులూరు	నాందేడ్	గుడ్స్,
చిమ్నూర్	మంచిర్యాల	గుడ్స్, పార్సిళ్లు
భూసావల్ డివిజన్		
బుల్దానా	మల్కాపూర్	గుడ్స్, పార్సిళ్లు
పూనద్	ఖార్వా- మోతీ-బాగ్	,,
దిగ్రాసే	,,	,,
వైత్‌పూర్	సావదా	,,
జబల్పూర్ డివిజన్		
పన్నా	సతనా	ప్యాసింజెర్లు, లగ్గేజి పార్సిళ్లు, గుడ్స్
జాగోడ్	సతనా	,,
సిధి	సతనా	,,
గర్హా కోట	పథారియా	,,
ఝాన్సీ డివిజన్		
తికంగఢ్	లలితపూర్	ప్యాసింజెర్లు, లగ్గేజి పార్సిళ్లు

(2) టెండర్లు పంపవలసిన నిర్ణీత ఫారములు, షరతులు, ఎంపికైన టెండరుదారు పూర్తిచేయవలసిన అగ్రిమెంటుఫారంలు డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) బొంబాయి, వి. టి./ షోలాపూర్/ సికింద్రాబాద్/ భూసావల్/ జబల్పూర్ మరియు ఝాన్సీ కార్యాలయం నుండి 14-5-1962 నాడు మధ్యాహ్నం 3 గంటల వరకు సెట్లుకు రు. 2 చెల్లించి పొందవచ్చు. ఈ ధనం వాపసు ఇవ్వబడదు.

(3) చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. కార్యాలయంలో టెండర్లు 25-5-62 నాటి మధ్యాహ్నం 3-30 లకు టెండర్లు విప్పబడుతాయి. టెండరుదార్లుగాని వారి ప్రతినిధులు గాని హాజరుకావచ్చును.

19 వ సంయుక్త వారం

జగపతి పిక్చర్స్:

ఆరాధన

మనసు మంచిది

వయసు చెడ్డది.
బస్తీ మోజులో మనసుని మలినం చేసింది వయసు
ఆరాధనలో చూడండి.

కమల్ — హైదరాబాద్

జైహింద్ టాకీస్ — సూర్యాపేట్

6 ఆటలు: 2-30 6-0 9-30

హన్‌మాన్ - మహబూబ్‌నగర్ ప్రభాత్ - ఖమ్మంమెట్టు

—వాణి రిలీజ్



హైదరాబాద్-ఎ

ఆదివారం ఏప్రిల్ 22

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి 6లే) 6-55 శార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి 6లే), 7-30 అమరవాణి (విజయవాడ నుండి 6లే), 7-45 గోవిందరావ్ దంతాలే : ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్నింగ్ ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీతము, 8-45 పిల్లలకు పాటలు, 9-00 బచ్చోంకేలియే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం పిల్లల కార్యక్రమము, 3 00 విజయవాడ వలె, 4-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 నగరవాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 గోవిందరావ్ దంతాలే : ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లములో. 9-45 గోవిందరావ్ దంతాలే, ఖయాల్, 10-00 వాద్య బృందము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60 12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, -45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె. 8-30 వి. వి. నీలాబాయ్ : వీణ పుచ్చా సుబ్బారావు : మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కి లో సై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రాగం, తానం, పల్లవి, పర్వతనేని వీరయ్య చౌదరి, నేతి శ్రీరామశర్మ : వయొలిన్, అట్లూరి వెంకటేశ్వరరావు, మృదంగం, పల్లవి : చక్కనీ భజన—శంకరాభరణం (ఆదితాళం). 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 రాగలక్షణం : చిత్తరంజని, ఆదాహరణాత్మక ప్రసంగము, వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (340 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని : కనకధారా స్తోత్రం. ఎమ్. బాలమురళీకృష్ణ, ఎమ్ వి. రమణ మూర్తి, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం : చిలకలపూడి వెంకటేశ్వరశర్మ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ఆకాశవాణి వాద్యబృందం, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చదలవాడ సత్యనారాయణ : వయొలిన్, 1-00 లక్ష్మీశంకరర్, 1-30 లలిత సంగీతం : పట్నాల అప్పారావు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 వరవిక్రయం నాటిక రచన : కాళ్ళకూరి నారాయణరావు 4 30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, నగర చక్రవర్తి కథ. పురాణకాలక్షేపం (భాగవతంనుంచి). శంకరమంచి రామకృష్ణశాస్త్రి 7-30 రాధ, జయలక్ష్మి (ఏలూరులో ఆహూతుల సమక్షమున కచేరీ). 8-00 ఆం-వా, 8-15 లలితసంగీతం : పట్నాల అప్పారావు, 8-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 శాస్త్రీయ సంగీతం, 10-00 చదలవాడ సత్యనారాయణ : వయొలిన్, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నిజామాబాద్‌లో ఆర్యసమాజ్ వార్షికోత్సవాలు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాదు, ఏప్రిల్ 20

నిజామాబాదు పట్టణములో ఈనెల 14, 15, 16 తేదీలలో జిల్లా ఆర్యసమాజ్ వార్షికోత్సవాలు అతివైభవముగా స్థానిక ఆర్యసమాజ్ భవనములో జరిగినాయి. ఈసమావేశంలో శ్రీయుతులు సుఖ్‌లాల్‌జీ ఆర్యాముసాఫిర్ (ఉత్తరప్రదేశ్) పండిట్ వరేందర్‌జీ, రుద్రదత్‌జీ మొదలగు మహాపాయకులు పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం యజ్ఞములు, వైదిక ధర్మములపై చర్చలు జరిగాయి శ్రీ సుఖ్‌లాల్‌జీ ఉపన్యసిస్తూ వైదిక ధర్మము అన్నిధర్మములకన్న పాతదనీ, మహమ్మదీయ, క్రైస్తవ మతముల ప్రచారములు భారతీయ భావన లేకుండ చేయుచున్నవనీ, భారత నవ నిర్మాణమును, సంస్కృతిని కాపాడవలయునన్న భారతీయులు ఏకముకావలయుననీ, రాజకీయ నాయకులు దేశశ్రేయోభివృద్ధికొరకుఎడతెగకుండ పనిచేయవలయుననీ, గ్రూపుతత్వాలు, పార్టీయిజాలు అభివృద్ధికి ఆటంకము కాకుండ చూడవలయునని ఆయన తమ ప్రసంగములో పేర్కొన్నారు.

శ్రీ రుద్రదేవుజీ మాట్లాడుతూ స్వతంత్రత లభించినదని మోజుపడకుండ కర్తవ్యమును నెరవేర్చుట ముఖ్యమని, వైదికధర్మము గురించి వివరముగా చెప్పారు.

ఆర్. టి. సి. ప్రయాణీకుల ఇబ్బందులు

నిజామాబాద్ పట్టణ బస్సు స్టాండులో నిర్మించిన మూత్రశాల మూయబడినది. ఇందుమూలముగా స్త్రీలకు చాల కష్టమగుచున్నది. ఆర్మూరు, జగిత్యాల తాలూకా కేంద్రములయినమ ఆర్. టి. సి. బస్సు స్టాండులో మంచినీటి వసతి, మూత్రశాలలు లేకపోవడము విచిత్రము దాదాపు ఈరెండు సెంటర్లకు రోజుకు 45 బస్సులు వస్తున్నాయి. వందలకొలది ప్రయాణీకులు ఎక్కుతూ దిగుతున్నారు. నిజామాబాదు, కరీంనగర్ జిల్లాల్లో బస్సులు సరియగు వేళకు రాక ప్రజలకు ఇబ్బందులు కలుగుచున్నాయి. కరీంనగర్ డిపోలో దాదాపు 20 బస్సులు చెడిపోయినవనీ తెలుస్తున్నది. డిపోలనుండి సరియగు వేళకు వెళ్ళని బస్సులు టైమ్‌టేబుల్ ప్రకారము ఎలా వెళ్ళగలవో బోధపడుటలేదు కొన్నిబస్సులకు తలుపులు లేక ఉన్నవి ఆర్-టి-సి- సంస్థకు తగు సంపాదన ఉన్నా ప్రయాణీకుల సౌకర్యము గురించి నిర్లక్ష్యముగా ఉన్నది. ఆర్-టి-సి- అధికారులు పై విషయములు తగు శ్రద్ధతో పరిశీలించి తగుచర్య తీసుకొనగలరని మా విలేఖరి వ్రాస్తున్నారు.

పురపాలక సభ్యత్వంనుండి కద్దరి తొలగింపు

నిజామాబాద్ పురపాలక సంఘ సమావేశాలకు సరాసరి మూడు మీటింగులకు హాజరు కానందున శ్రీ గంగాధర్ గౌడ్, డా॥ అబ్దుల్లాఖాన్ సభ్యులకుతమసభ్యత్వము కోలుపోయినారని మునిసిపాల్టీ నోటీసు ఇచ్చినదని తెలిసినది. పైఇద్దరు సభ్యులు తమకు వివరణముచేత నోటీసు ఇవ్వకపోవడం తీర్పు నిమిత్తము కోర్టుకు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

హోమియోపతిలో పదిరోజుల శిక్షణ

నిజామాబాద్ జిల్లాలో మొదటిసారి హోమియోపతిక్ శిక్షణ శిబిరమును సారంగపురము హాన్మాన్ రోడ్డు వక్కన పదిరోజులవరకు నడుపుటకు నిశ్చయించ బడినది. వచ్చేనెల 20వతేదీ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్ అధ్యక్షతన ఈ శిబిరము ప్రారంభింపబడును.

ఆరోగ్యమే మహాభాగ్యమన్నట్లు స్త్రీ పురుషులు, వయోవృద్ధులు పై శిబిరములో పాల్గొని హోమియోపతిక్ సూత్రముల తెలుసుకొని ఆరోగ్యమును ఎలా కాపాడుకొనవలయునో గ్రహించవలెను. ఈ శిబిరములో పాల్గొనదలచిన వ్యక్తులు రు. 25 చెల్లించవలయును. ఈ శిబిరములో పదిదినములవరకు భోజన సౌకర్యము ఏర్పరచ బడినది.

.....

ఖమ్మంలో హిందీ విద్యాలయం

ఖమ్మం, ఏప్రిల్ 20

హిందీ మహావిద్యాలయం ఖమ్మం లోకల్ కరస్పాండెంట్ శ్రీ రాజగోపాలం ఇలా వ్రాస్తున్నారు. హిందీ మహా విద్యాలయము. ప్రవేశ, విశారద పూర్వార్ధ ఉత్తరార్ధ, రాష్ట్రభాష ప్రవీణ తరగతులకు భోధన జరుగుచున్నది. ప్రవేశ శుల్కము ఐదు రూపాయలు మాత్రము చెలించవలసి యుండును- క్లాసు ఫీజులు లేవు సమర్థులైన ఉపాధ్యాయ వర్గము పని చేయుచున్నది చేరదలచిన విద్యార్థులు లోకల్ కరస్పాండెంట్, హిందీ మహావిద్యాలయము, ఖమ్మం అని దరఖాస్తులు పెట్టుకొన వచ్చును.

విశ్వదాతకు చేనేతప్రజల జోహార్లు

పీరాల, ఏప్రిల్ 20

విశ్వదాత కళాప్రపూర్ణ శాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంతి సందర్భమున 16వ తేదిన పీరాలలో ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ జి. కోటయ్యగారి అధ్యక్షతన వారిజ్ఞాపనమునందు సమావేశము జరిగినది.

శ్రీ జి. కోటయ్యగారు సమావేశమును ప్రారంభిస్తూ శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్ర భాషాపోషకులని దేశభక్తులని చాతలని చెప్పుచూ చానికి వుదాహరణగా 1934-35 సంవత్సరములలో పీరాలలోని చేనేత పారిశ్రామికుల విడ్డలు కాలభాషాభివర్ధని, అనుపేరుతో ఒక పత్రికాలయమును స్థాపించుకొని దదరు పత్రికాలయమునకు "ఆంధ్రవార-భారతి" పత్రికలను అర్థచందాకు పంపించవలసినదని కోరినంతనే పంతులు గారు సదరు పత్రికలను అర్థచందాకు పంపించారని చెప్పినారు.

...—

ఖమ్మంలో దేశోద్ధారకునివర్ధంతి

ఖమ్మం, ఏప్రిల్ 20

ఉదాత్తమైన మనో వ్యక్తిత్వం గాఢమైన త్యాగశీలత గలిగి, భౌతిక ఆధ్యాత్మిక మధుర సమ్మేళనంతో మహాజీవితాన్ని గడిపిన దేశోద్ధారకుడు, విశ్వదాత శ్రీ శాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు ఆంధ్రజాతికేకాకుండా యావద్భారతదేశానికే ఆదర్శప్రాయుడు అని ప్రఖ్యాత అభ్యుదయ యువకవి శ్రీ మారిరాజు రంగారావు నిన్న ఖమ్మంజిల్లా రచయితల సంఘంవారు జరిపిన దేశోద్ధారకుని 24 వర్ధంత్యుత్సవ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

శ్రీ నాగేశ్వరరావు త్యాగయుక్తమైన తమ పవిత్ర జీవనంద్వారా, సేవా పరతంత్రత ద్వారా జాతికి సల్పిన మహోపకారం అనల్పమని శ్రీ రంగారావు అన్నారు.

జిల్లా రచయితల సంఘాధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా ప్రసంగిస్తూ ఆంధ్రుల వదాన్యతను గురించిన ప్రసక్తి వస్తే దేశోద్ధారకుడు వెంటనే స్ఫురణకువస్తాడనీ, సదానిరాడంబరత ద్వారా ఆంధ్రదేశానికి అమూల్యమైన సేవా సంపత్తిని సమకూర్చి పెట్టారని అన్నారు.

శ్రీ కొలిపాక మధుసూదనరావు స్మృతిసభలతో సమావేశం ముగిసింది.

——

మహబూబ్‌నగర్ నుండి ఎన్నికల కమీషన్‌కు తిఅర్జీలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20

మహబూబునగరుజిల్లాలో చేరిన, కల్వకుర్తి అలంపూరు, మహబూబునగరనియోజక వర్గాలలో కొన్ని అవక తవకలు అక్రమాలు జరిగాయని ఆరోపించినట్లు శ్రీ పాగా పుల్లారెడ్డి గారు, శ్రీ యిబ్రాహంఅలీ గారు, శ్రీమతి శాంతాబాయిగారు ఎన్నికల కమీషన్‌కు అర్జీలు పెట్టుకున్నట్లు అతివిశ్వసనీయ వర్గాలద్వారా తెల్లమగుచున్నది.

—...

విజయవాడలో వీరేశలింగం జయంతి

(మా. వి)

విజయవాడ, ఏప్రిల్ 20

అభ్యుదయ పథములో అనేక ఉద్యమాలను ప్రారంభించిన మూలపురుషుడు నవయుగ నిర్మాత శ్రీ కందుకూరి వీరేశలింగంగారి 114వ జయంతి శ్రీమతి కనువర్తివరలక్ష్మమ్మ అధ్యక్షతన మొన్న శ్రీరామమోహన గ్రంథాలయములో జరిగింది.

శ్రీ ఎన్ వి. శేషయ్య మాట్లాడుతూ వీరేశలింగం పంతులుగారు సత్యాన్వేషిణి, గాంధీజీవలెనే వారి జీవితముకూడా సత్యాన్వేషణకై అంకితము చేశారనీ వారు ఇరువురూ తమ జీవిత చరిత్రలను సత్యప్రకటనకై వ్రాశారని అన్నారు.

శ్రీయుతులు ఆచంట జానకిరాం, అయ్యంకి వెంకటరమణయ్య, పరకాల పట్టాభిరామారావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పరకాల పట్టాభిరామారావు పిల్లలకై వ్రాసిన నవయుగ నిర్మాత వీరేశలింగం అనేగ్రంథాన్ని ఈసభలో విడుదల చేశారు.

అధ్యక్షురాలు శ్రీమతివరలక్ష్మమ్మ మాట్లాడుతూ, శ్రీ వీరేశలింగం జీవితం స్త్రీలకు ఆదర్శప్రాయమన్నారు.

—

జర్మనీలో రష్యా సైనికాధికారిగా యాకుబౌస్కై నియామకం

మాస్కో, ఏప్రిల్ 21

జర్మనీలో రష్యా సాయుధదళాల ప్రధానాధిపతిగా కర్నల్ జనరల్ యాకుబౌస్కై నియమింపబడ్డాడు. 1941నుండి యీ బాధ్యతను నిర్వహించిన మార్షల్ కోనేవ్ మాస్కోకు తిరిగి వెళ్ళి సోవియట్ రక్షణ మంత్రిత్వము తన బాధ్యతలను స్వీకరించాడని టాస్ పేర్కొన్నది.

చేనేతకు ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది

సన్మానసభలో మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 20

గత సాయంకాలం 5-30 గంటలకు హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘ పక్షంగా స్వంతభవన ఆవరణలో ఆంధ్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య, ఆర్థిక, వాణిజ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగార్ల సన్మాన పురస్సరంగా విందు జరుపబడినది ఈవిందులో శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ సహకారశాఖ రిజిస్ట్రార్, శ్రీ చంద్రశేఖరం, పరిశ్రమల శాఖ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పవార్ విఠల్‌రావు (కేంద్ర సంఘాధ్యక్షులు) మంత్రులకు స్వాగతంచెబుతూ "చేనేతపరిశ్రమ మనదేశంలో ఎంతోపెద్దది. లక్షలాది కుటుంబాలు దీనిచే పోషణ మవుతున్నవి. చేనేత పరిశ్రమ శీలింగ్ మూడవపంచవర్షప్రణాళికలో తక్కువచేయబడినది. దీని నభివృద్ధిపరచుటకు మంత్రులు తోడ్పడాలన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిమాట్లాడుతూ ఈ సహకారశాఖ తమకుకొత్తదైనదానిని అర్థము చేసుకొనుటకు ప్రయత్నిస్తున్నాను ఈ శాఖలోనే అధికతగాబాబున్నట్టు గోచరిస్తుంది.

చేనేతపరిశ్రమపైమనఆంధ్రప్రదేశ్‌లో మద్రాసు రాష్ట్రములో లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయి. దీనికి ప్రభుత్వం వాటా ధనముగా, రిబేట్‌రూపములో మరియు వానారశాలుగా ఆర్థిక సహాయము చేస్తూనే ఉంది. ఇకముందు కూడా చేయబడుతుంది.

ఇంతవరకు సగభాగం చేనేత పారిశ్రామికులు సహకార సంస్థలలో చేరకపోవడానికి ఏదో కారణముంటుంది. వారికేలాటి యిబ్బందులున్నవో తొలగించి వారిని సహకారసంస్థలలో చేర్చడానికి నాయకులు ప్రయత్నించాలి.

ప్రభుత్వం సహకార సంఘాలకు చేసే ఆర్థిక సహాయమువల్ల సామాన్య చేనేతపారిశ్రామికుని జీవిత స్థాయి యేమైన పెరుగుచున్నదా? వారి జీవనస్థాయిని పెంచడానికి ప్రయత్నించాలి అన్నారు. చేనేత పరిశ్రమ యొక్క దురదృష్టమో అదృష్టమో కాని శాసనసభలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతములనుండి చేనేతవారికి ప్రాతినిధ్యము లభించలేదు. కాని చేనేతపరిశ్రమలో కాకలుదీరినసాయకులయిన శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీగారిని ఈ పరిశ్రమలో సంప్రదిస్తూ కావలసిన సౌకర్యాలు కూర్చగలమన్నారు.

డా॥ లక్ష్మీనరసయ్యగారు ఎంతో ఉత్సాహంతో ఉపన్యసిస్తూ చేనేత పరిశ్రమపై నాకెంతో అభిమానమున్నది. దానికి లభించే ఆర్థిక సహాయములో లోటురాకుండా చూచుకుంటానని హామీనిచ్చారు.

చేనేతపరిశ్రమ మరియు తదితర పరిశ్రమలకు ప్రత్యేకంగా బ్యాంకు కావాలనే విషయము విచారణలో యున్నది. దానినికూడా త్వరలో పూర్తిచేయడానికి ప్రయత్నిస్తానన్నారు.

చేనేత పరిశ్రమకు ఉజ్జ్వలభవిష్యత్తు గలదు. కాబట్టి ఈ విషయములో శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీగారిని సంప్రదిస్తూ తగు సౌకర్యములు కూర్చగలనని హామీనిచ్చారు.

శ్రీ గుంటక నర్సయ్య పంతులు, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు కృతజ్ఞత తెలుపుచూ తెలంగాణాలో అందరు నేత పారిశ్రామికులు చేనేత సహకార సంఘాలలో చేరినారు. వారికి తగిన ఆర్థిక సహాయములభించనందుననే సంఘాలు అందరిని ఉత్పత్తిలో చేర్చుటకు జాలకున్నాయి. వాటికి తగిన సహాయం లభించిన ఈ కొరత కూడా తీరగలదన్నారు. ఇద్దరు మంత్రులు యిచ్చిన హామీలు మమ్ములనెంతో సంతోషపరచినవి. మాకు సహాయము శ్రీ కొండాలక్ష్మణ్‌గారి అనుభవ సలహాలు చేనేతపరిశ్రమకు ఉజ్జ్వలభవిష్యత్తు కూర్చగలవన్నారు. ఈ విందు సాయంత్రము 6-30 గంటలకు ముగిసింది.

—...

జడ్‌చర్ల-కర్నూలురోడ్డు గ్యాంగ్ ఉద్యోగుల యిబ్బందులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 21

జడ్‌చర్ల నుండి కర్నూలు రోడ్డు గ్యాంగ్ ఉద్యోగులకు ప్రతిమాసం కడు అలస్యంగా తమ జీతములందించి చేయుటవల్ల వారు ఎన్నియో ఇబ్బందులకు గురికావలసి వచ్చుచున్నదని పోవుచున్నారు. పైఅధికారులు యిట్టి విషయం గమనించుట ముఖ్యం బండి క్రిందపడి బాలుని మృతి

మహబూబునగరం తాలూకాలో చేరిన తుమికినిపురం గ్రామంలో గత వారం క్రిందట ఆశన్న కుమారుడు కనీసం 5 సంవత్సరముల వాడు బండి క్రిందపడి మరణించినట్లు తెలిసింది.

స్థానిక వార్తలు

ఆంధ్రప్రదేశ్ కళాకారుల సమ్మేళనానికి యీరోజు ఉదయము 10గంటలకు ఎగ్జిబిషన్ క్లబ్‌లో ప్రారంభోత్సవము జరుగును. దేశములో ప్రప్రథమముగా నిర్వహింపబడుచున్న యీ సమ్మేళనములో ప్రముఖాంధ్ర కళాకారులు పాల్గొనుచున్నారు.

ఈ రోజు సాయంకాలము 6 గంటలకు వరవస్తు చిన్నయసూరి వర్ధంత్యుత్సవము ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో జరుపబడును. సభకు కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు అధ్యక్షత వహింతురు. చిన్నయసూరి వ్యాకరణము, చిన్నయసూరి జీవిత విశేషాలు, నీతిచంద్రికను గూర్చి శ్రీ దువ్వూరి వేంకటరమణశాస్త్రి. శ్రీ నిడదవోలు వేంకటరావు, శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావు ఉపన్యసింతురు.

చిక్కడపల్లి ఆంధ్రవిద్యాలయోన్నత పాఠశాల వార్షికోత్సవము యీ రోజు సాయంత్రము 5-30గంటలకు మాజీమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతన జరుగును. పాఠశాల వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతి ప్రదానము జరుగును.

—...

ఆలంపల్లి పాఠశాల వార్షికోత్సవం

ఆలంపల్లి, ఏప్రిల్ 20

వికారాబాద్ తాలూకా ఆలంపల్లి పాఠశాల వార్షికోత్సవం ఈ మధ్య జరుపబడింది. ఉదయము ప్రభాత్‌ఫేరి జండావందనముతో కార్యక్రమం ప్రారంభమైంది.

శ్రీ లింగా లక్ష్మారెడ్డి ఆ విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. సాయంత్రం ఆటలపోటీలు శ్రీ రామచంద్రయ్య అధ్వర్యమున జరుపబడినవి.

సాయంత్రం 6 గంటలకు శ్రీ వీరమల్లప్ప అధ్యక్షతన సమావేశం జరిగింది. శ్రీ లింగ లక్ష్మారెడ్డి బహుమతులు పంచారు. శ్రీ టి. నారాయణాచారి వార్షిక నివేదికను చదివారు. తరువాత శ్రీ నారాయణరావు, శ్రీ అప్పలాచారి, శ్రీ లక్ష్మీకాంతరెడ్డి ఉపన్యసించారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసములో పాఠశాల సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు.

పాఠశాలకై ప్రహరీగోడ, కాలి, కొత్త గదుల నిర్మాణము విద్యుచ్ఛక్తి మొదలగు పాఠశాల లోటులను పురపాలక సంఘముద్వారా పూర్తిచేయించుకుని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ నిజలింగప్పకోసం బాగల్‌కోట్ ఎం.ఎల్.ఏ రాజీనామా

బెంగుళూరు, ఏప్రిల్ 20

బి జాపూర్ జిల్లా బాగల్‌కోట నియోజకవర్గంనుండి జనసంఘ అభ్యర్థిని 17వేల ఓట్ల మెజార్టితో ఓడించి మైసూరు శాసనసభకు గెలిచిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. టి. ముక్కాక్ తన శాసన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

గత ఎన్నికల్లో ఓడిపోయిన మైసూరు పి. సి. సి అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఉపఎన్నికలో నిలిచేందుకై యీ రాజీనామా జరిగినట్లు తెలుస్తున్నది

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కాంతి నిన్న గుల్బర్గాలో పత్రికల సమావేశంలో ప్రసంగిస్తూ కాసేపటికాలం ముఖ్యమంత్రిగా ఉంటానో దెప్పలాలనన్నారు. శ్రీ నిజలింగప్ప గెలిస్తే మైసూరు ముఖ్య మంత్రి అవుతారని ఒక అభిప్రాయంఉంది. ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప వర్గం వారే.

14వ సంయుక్త వారం!

జెమినీ వారి:

ఘరానా

దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్. సంగీతం: రవి.

శా॥ రాజేంద్రకుమార్, ఆపాపరేఖ్, రాజ్‌కుమార్, దేవిక, ఆగ.

జమ్‌ఖుడ్ - హైదరాబాద్.

మినర్వా- సికింద్రాబాద్

రోజు 3 ఆటలు. 3-00, 6-15, 9-30

7వ సంయుక్త వారం

సాదియా - ఔరంగాబాద్
న్యూ మదన్ - గుల్బర్గా
శారదా - నాందేడ్
చంద్రకాంత్ - రాయచూర్
అశోక్ - నిజామాబాద్
ఫతేమహల్ - పర్భని
రిగల్ - లాతూర్

నేడు 2 ఆటలు: 6-15, 9-30.

—మహేశ్వరి కంపెని విడుదల.

Screen.

నేటి రాత్రి — నేటి రాత్రి

యూనివర్సల్ ఇంటర్ నేషనల్ ప్రొడక్షన్స్ వారి:

స్పార్టకస్

(టెక్నికలర్ లో)

నాలుగు ఎకాడమీ బహుమతులను పొందిన చిత్రం.

ఒక మహాత్తరమైన ప్రేమగాథ: యుద్ధభూమియందు యుద్ధవీరుల ప్రేరేపణలు బొబ్బరింతలతో చెలరేగిన చిత్రం.

హెచ్చుతరగతులకు థియేటర్‌వద్ద అడ్వాన్సు బుకింగ్ ఉ॥ 10 గం॥ నుండి 12 గం॥ వరకు మరియు ఆటల వేళలయందు కలదు.

టివోలి సినిమా

సికింద్రాబాద్—ఫోన్: 74978.

ప్రతిరోజు 2 ఆటలు: 5-0, 9-0 గం॥

[Screen] నేడు ప్రత్

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 44 2
హైదరాబాద్, ఏప్రిల్ 19
(క్వింటల్ రేటు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్తి బియ్యం	55-00 57-00
గుజ్జలు	59-50 60-00
నెం. 19 నెంబర్లు	53-00 58-00
దొడ్డు బియ్యం	50-00 54-00
గర్కలు	52-00 55-00
వానకరాంలు	57-00 59-00
బంగారు తీగెలు	78-00 80-00
గొట్టెబియ్యం	47-00 50-00
24 నెంబర్లు	64-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	62-00 58-00
కొత్తసాంబర్లు	68-00 72-00
పాతసాంబర్లు	76-00 98-00
తునుమ బియ్యం	56-00 58-00
పచ్చకొన్నలు	86-00 87-50
చట్టి కొన్నలు	83-00 88-00
తెల్లకొన్నలు	43-00 45-50
పసుపు	180-00 192-00
కందులు పెద్దవి	41-00 44-00
కందులు చిన్నవి	37-00 39-50
మినుములు	66-00 72-00
పెసగలు	42-00 48-50
పెసలు	47-00 50-25
ఉలవలు	26-00 29-00
నెల్లం	38-00 40-00
మిరపకాయలు	140-00 200-00
చింతపండు	86-00 92-00

బంగారం మార్పు
హైదరాబాద్ మహాజన్ టాంకువద్ద "హనుమాన్ మంజిల్"లో ఉన్న శ్రీ సత్యనారాయణ ప్రింటింగ్ వర్క్స్ ఆఫీసును హైదరాబాద్, ఖైరతాబాదులోని "సాగర్ మంజిల్" 6-3-666 గృహానికి మారుస్తున్నారు 1962 ఏప్రిల్ 13వ తేదీ నుండి కొత్తభవనంలో ఈ కార్యాలయం పనిచేస్తుంది.

పప్పుదినుసులు	77-00 78-00
యెర్రగడ్డ	70-00 81-00
తెల్లసన్నవులు	114-00 182-00
ఆముదాలు	68-00 84-50
ధనియాలు	60-00 63-00
జీలకర్రలు	48-00 52-00
ఇలాతిపల్కు పెద్దది	100-00 108-00
ఇలాతిపల్కు సం॥ 18	74-00 78-00
బన్సీగోధుమలు	66-00 68-00
శరబతి గోధుమలు	65-00 62-00
పత్తిగింజలు	84-00 87-50
కందిపప్పు పెద్దది	58-00 60-00
కందిపప్పు చిన్నది.	52-00 58-00
పెసరపప్పు	50-00 54-00
మినుపపప్పు	92-00 95-00
పెసరపప్పు	70-00 71-00
పల్కుమూనె 10 తులా	18-10 18-25
కల్నిపిండి	22-25 22-50
నువులు	36-00 48-00

వెండి బంగారు ధరలు

ముచ్చాల రామచంద్రయ్య
ఫోన్ నెం. 4890
హైదరాబాదు, ఏప్రిల్ 20

బంగారం 10 గ్రాం	122-25
గోల్డ్ చిప్ ..	122-50
వరను	97-00
వెండి (100)	224-00
వెండి చిల్లర	2-28

ప్రకటన

సికింద్రాబాద్ వద్ద మెట్టుగూడ ప్రాంతపు వాస్తవ్యులైన వాక్లయింటు వెండె ముత్తయ్య కుమారుడు వెంటయ్య చిల్‌కల్‌గూడలోని 11-4-905 నుండి 908 వరకు నెంబర్లు గల ఇండ్లను యజమానురాలు యల్. అంతయ్య వాయిదు కుమార్తె మిస్ ఆర్. శాయతు వద్ద నుండి ఒక వారము తరువాత కొనుటకు నిశ్చయించి ఒడంబడిక చేసియున్నాడు. సదరు ఇండ్లకు హద్దులు: ఉత్తరము రోడ్డు; దక్షిణము అబ్దుల్ సమద్ ఇల్లు; పడమరరోడ్డు; తూర్పు సందు, గనుక ఇందుమూలముగా అందరికి తెలియచేయడమేమనగా సదరు ఆస్తిమీద ఎవరికి గాని ఎట్టి వారసత్వము గాని, హక్కు గాని లేక గిర్వీగాని ఉన్నయెడల అట్టివారు ఈ నోటీసు తెలువడిన ఒక వారము లోపల వారి అభ్యంతరములను ఈ క్రింది వారికి లిఖితపూర్వకముగా తెలువవలెను. అట్లు తెలువనియెడల గడువు దాటినపిమ్మట వాక్లయింటు విక్రయము చేయించుకొనును. అటుపిమ్మట ఎట్టి ఆక్షేపణలు అంగీకరింపబడవు.

6693-A. రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్ (20-4-1962)
సం॥ బి. ముత్యాలు
అడ్వకేట్.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రతిఆట క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుచుచున్నది.
బి. ఎ. ఎస్, ప్రొడక్షన్స్:
భీష్మ
తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, ధూళిపాళ్ళ సీతారామశాస్త్రి, రేలంగి, డా॥ ప్రభాకర్ రెడ్డి, హర్‌నాథ్, నాగభూషణం, అంజలి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం,
సంగీతం: మాస్టర్ రాజేశ్వరరావు.
నిర్మాత, దర్శకుడు: బి. ఎ. సుబ్బారావు.

అశోక్ హైదరాబాద్ | మనోహర్ సికింద్రాబాద్ | మార్కండేయ వరంగల్
ప్రతి రోజు 3 ఆటలు. 2-30, 6-00, 9-30.
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నాల్గవ వారం
వాహినీ ఫిల్మ్స్ (మద్రాసు)
"రుబాలా"
తారాగణం: వైజయంతిమాల, సునీల్‌దత్, ప్రాణ్.
నౌ-రంగ్
(ఎయిర్ కండిషన్డ్) ఫోన్: 4778.
నౌ-రంగ్ మేనేజ్‌మెంటువారు 6 30 ఆటను
తాము ప్రత్యేకంగా ఏర్పరచుకొన్న జెనరేటర్లతో
ప్రతిరోజూ ప్రదర్శించడానికి ఏర్పాటు చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నారు.
ప్రతిరోజూ మూడాటలు 3-30, 6-30, 9-30.
5 వ వారం మోహన్ - టాంగాబాద్
2 వ వారం
లక్ష్మి - నాందేడ్. భారత్ - మహబూబ్‌నగర్
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A.

పత్రికా వార్తలు

భువనగిరి యువజన గ్రంథాలయం

ఆర్యా!

భువనగిరి పట్టణము పిటి మునిసిపల్ కలిగి గ్రంథాలయ సెస్సు సంవత్సరమునకు 5 వేల వరకు వసూలు చేయబడును. భువనగిరి పట్టణములో ఒకే ఒక ప్రయివేటు గ్రంథాలయము ఉంది. పూర్వపు ప్రభుత్వ గ్రంథాలయం 10 వేల విలువగల గ్రంథములతో ప్రయివేటు గ్రంథాలయాన్ని నడుపుచున్నారు. ప్రయివేటు గ్రంథాలయము రిజిస్టరుకూడా అయి రెండు సంవత్సరములు అయెను. కాని యెన్ని అభ్యర్థనలు చేసినా ప్రభుత్వ సహాయము లభించుటలేదు. ఇప్పటికైనా అధికారులు గ్రహించి తగిన కేటాయింపు చేయాలని కోరుచున్నాను.

ఇట్లు
పి. జగన్నాథం
కార్యదర్శి, యువజన గ్రంథాలయం
భువనగిరి

నార్కట్‌పల్లి - నల్లగొండ బస్సు సమయములో మార్పు అవసరం

ఆర్యా!

నార్కట్‌పల్లినుండి నల్లగొండకు వచ్చు చివరిబస్సు ఒక్కొకసారి రాత్రి 11 గంటలకు చేరుచుండుటవలన ప్రయాణీకులు పెక్కుఇబ్బందుల పాలగుచున్నారు.

హైదరాబాదు నుంచి రాత్రి సుమారు 8 గంటలకు నార్కట్‌పల్లి చేరుకునే బస్సు భువనగిరినుండి రాత్రి సుమారు 8-30 గంటలకు నార్కట్‌పల్లి చేరుకునేబస్సు మరియు హైదరాబాదు భువనగిరి మార్గముగా రాత్రి సుమారు 9 గంటలకు నార్కట్‌పల్లి చేరుకునే ఈమూడు బస్సుల కనెక్షన్ తినుకొని నల్లగొండకు వచ్చే చివరి బస్సు బయలుదేరుతుంది.

మూడు బస్సుల కనెక్షన్లతో ఒకే ఒకబస్సు బయలు దేరడంవలన కొన్ని కొన్ని సమయాలలో ప్రయాణీకులు బస్సులో స్థలాభావమువలన అసౌకర్యానికి గురి అవుతున్నట్లు తెలియుచున్నది.

ఒక్కొకసారి హైదరాబాదు భువనగిరి మార్గముగా నార్కట్‌పల్లికి చేరుకునే బస్సు కొన్నిగంటలు ఆలస్యంగా చేరడములో మొదట హైదరాబాదు నుంచి మరియు భువనగిరినుంచి వచ్చిన ప్రయాణీకులు హైదరాబాదు, భువనగిరి మార్గముగా నార్కట్‌పల్లి చేరుకునే బస్సుకొరకు పడిగాపులు కాయటము జరుగుచున్నది.

ఆర్. టి. సి. అధికారులు హైదరాబాదునుంచి భువనగిరినుంచి నార్కట్‌పల్లి చేరుకునే మొదటి రెండు బస్సుల కనెక్షల తదుపరి నల్లగొండకు వచ్చు బస్సుకు ఏర్పాటుచేసి హైదరాబాదు, భువనగిరి మార్గముగా నార్కట్‌పల్లి చేరుకునే బస్సును సరాగిరా నల్లగొండకు వచ్చు ఏర్పాటు చేసిన బాగుండును.

ఇట్లు
పి. వి. నారాయణరావు

పోర్చుగీసు వలసలలోని భారతీయులు

పోర్చుగీసు ప్రభుత్వంచే ఆంక్షల తొలగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

పోర్చుగీసు కాలనీలలోని భారతీయులు వాటిని విడిచిపోవుటకు, వారు తమతోపాటు తమఆస్తి పాస్తులను తీసుకవెళ్ళుటకు పోర్చుగీసు ప్రభుత్వం అంగీకరించిందని నేడు లోకసభలో శ్రీమతి మైమూనా సుల్తాన్ ప్రశ్నకు ఆవమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిచ్చింది.

పోర్చుగీసు ప్రభుత్వం మొదట ఈ సమస్యను భారతదేశంలోని పోర్చుగీసు ఖైదీలతో ముడిపెట్టిందని, కాని తర్వాత అలా ముడిపెట్టకుండుటకు అంగీకరించిందని పోర్చుగీసు కాలనీలలోని భారతీయులు వీసా గడువు ముగియుటతోనే కాలనీలను విడువాల్సియుంటుందని శ్రీమతి మీనన్ తెలిపింది.

పోర్చుగీసు ప్రభుత్వం భారతీయులను యెప్పుడు విడుదలచేసేదిమాత్రం తెలుపలేదు. కాని ఈ మాసాంతంలో లేక మే ప్రారంభంలో విడిచిపెట్టవచ్చునని శ్రీమతి మీనన్ చెప్పింది.

పాకిస్తాన్‌లోని 20 వేల గోవన్లు కొత్త నిబంధనలవల్ల తీవ్ర సమస్యను యెదుర్కొంటున్నారని శ్రీ రఘునాథ్‌సింగ్ మంత్రిణికి తెలుపగా వారు పాకిస్తాన్‌లో నివసిస్తున్న గోవావారు భారతదేశ పౌరసత్వాన్ని లేక విదేశీ పౌరసత్వాన్ని పొందవచ్చునని తెలిపింది. భారతదేశానికి రాదలచిన వారికి పాస్‌పోర్టు లిచ్చుటకు పాకిస్తాన్‌లోని హైకమిషనర్ కార్యాలయానికి తెలుపబడింది. పాకిస్తాన్‌లో ఉద్యోగాలు చేయుచున్న గోవన్లు భారత పౌరసత్వం కలిగియుండుటకు అభ్యంతరమేమీ లేదనికూడ ఆమె తెలిపింది.

ఎండోమెంట్లశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి నచివాలయ సాంస్కృతిక సంఘం నిర్వహించిన సాంస్కృతికోత్సవాల్లో 19 వ తేదీన బహుమతి ప్రదానం కావించారు.

422లక్షల డాలర్లవిలువగల మరో రెండు ఋణాలు

భారతదేశంలో రెండుఫ్యాక్టరీలు స్థాపించుటకు అమెరికా సహాయం

వాషింగ్‌టన్, ఏప్రిల్ 20

ఒకధర్మల్ ప్లాంటును, ఒకకోల్ వాషరీ ప్లాంటును భారతదేశంలో నెలకొల్పేందుకయి 42,200,000 డాలర్ల రెండురుణాలను అమెరికామంజూరుచేసింది.

అంతర్జాతీయాభివృద్ధి సంస్థ అధ్యక్షులు ఫోల్ హామిల్టన్ యీ విషయాన్ని నిన్న ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు స్థానికముగా అయ్యేఖర్చుకుగూడ 160 లక్షల డాలర్ల విలువగల రూపాయల ఋణాన్ని ఇచ్చుటకు అమెరికా తలపెట్టిందని హామిల్టన్ తెలిపారు.

కలకత్తాకు ఉత్తరాన 80 మైళ్ళ మేరలో హుగ్లీజిల్లాలో బాండెల్ దగ్గర 3000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్ర నిర్మాణానికి అమెరికా రాయబారి గాల్‌బ్రైత్ ఈరోజు ప్రారంభోత్సవం జరిపారు. ఉత్తర హిందూస్థానంలో అధికంగా విద్యుత్తు నిచ్చే ప్లాంటుయిదేకాగలదు. దీనికగు విదేశీ మారకద్రవ్యము ఖర్చుకు 880 లక్షలడాలర్లు, బిహార్‌లో హిందూస్థాన్ స్టీల్ కంపెనీ నిర్మించనున్న కోక్ వాషరీ ప్లాంటుకు 42 లక్షల డాలర్లు అమెరికా ఋణముగా యిస్తుంది. వాషరీప్లాంటు గంటకు 600 మెట్రిక్ టన్నులబొగ్గును పరిశుద్ధి చేస్తుంది ఈ రెండు ఋణాలు 40 సంవత్సరాలలో చెల్లించాల్సి యుంటుంది.

విశ్వేశ్వరయ్య మృతికి సంతాపం

కల్వకుర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 20

గాంధీస్మారక హరిజనహాస్టల్ తరపున మోతుగుండము విశ్వేశ్వరయ్యగారి మరణంపట్ల సంతాపం తెల్పుటకు శోకసభ ఏర్పాటుచేయబడింది. సమావేశమునకు అధ్యక్షత వహించిన హైస్కూల్ హెడ్ మాస్టర్ శ్రీ సాంబమూర్తిగారు స్వర్గీయులైన విశ్వేశ్వరయ్యగారి జీవితాన్నిగూర్చి ప్రసంగించిరి. జిల్లాభూదానసేవకులు శ్రీ సురభిశేషశర్మగారి ప్రతిపాదన అనంతరంస్వర్గీయులఆత్మశాంతికొరకు రెండునిమిషములమౌనప్రార్థనానంతరం వారి కుటుంబమునకు సానుభూతి తెల్పబడింది.

ఖమ్మంలో

గత ఆదివారం స్థానికవర్తకులు శ్రీ సుగ్గల తిరుమలరావు అధ్యక్షతన శ్రీ మోతుగుండ్ల విశ్వేశ్వరయ్యగారి సంతాపసభను విజ్ఞానసరోవరం పాలకవర్గం, పతితులకలిని జరిపారు. స్థానిక భారత సేవక్ సమాజ్ పెద్దలు శ్రీ పెరవలి వెంకటరమణగారు శ్రీ విశ్వేశ్వరయ్యగారి ప్రతిభను ప్రస్తుతిస్తూ ప్రసంగించిన అనంతరం సభికులు నిలుచుని రెండునిమిషములు మౌనం పాటించి విశ్వేశ్వరయ్యగారి ఆత్మకు శాంతికోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించిరి. తదుపరి స్థానిక కళాశాల హిందీఉపన్యాసకులు శ్రీ యం. వి ఐ శర్మగారి అధ్యక్షతన స్థానిక హిందీ పాఠశాలాధ్యాపకులు శ్రీ గుంటు వల్ల రాజగోపాలముగారు భక్తకవీకు తత్వాన్నిగూర్చి గంభీరంగా ఉపన్యసించారు.

భారతదేశంలో క్రికెట్ తర్ఫీదుకు పశ్చిమ ఇండీస్ ఆటగాళ్ళు

కింగ్‌స్టన్, జమైకా, ఏప్రిల్ 20

భారతదేశములో క్రికెటు ఆటనాడుతూ భారతీయులకు తర్ఫీదు నిచ్చేందుకై 4 గురు పశ్చిమ ఇండీస్ బౌలర్లు ఒడంబడికల నంగీకరించారు. భారతదేశములో బ్యాట్స్‌మెన్లు, బౌలర్లకు వీరు తర్ఫీదు నిస్తారు.

రేడియో ధార్మిక ధూళిని గూర్చి హెచ్చరిక

పశ్చిమ జర్మనీలో ప్రత్యేక పరికరం సృష్టి

బాడ్ క్రూజెనాక్ (జాడ్). ఏప్రిల్ 20

ఎక్కడో మారు మూల కుగ్రామాల్లో ఉండి ఒక మీట నొక్కితే చాలు దేశమంతటా హెచ్చరికలు వాటంతటవి పాకి పోతాయి. ఈ హెచ్చరిక పద్ధతి పశ్చిమ జర్మనీ పౌరరక్షణ కేంద్రం వారు పశ్చిమ వ్యవస్థగా రూపొందించారు. సార్లాండు, రైన్లాండు పలాటినేట్ ప్రాంత పౌరరక్షణ హెచ్చరిక కేంద్రాధికారి రొజెన్‌క్రాన్జు పెరల్ హార్బరు సంఘటన జర్మనీలో రాదు అనిదృఢవిశ్వాసం వెలిబుచ్చారు.

ఈ హెచ్చరిక కేంద్రం నిర్వహించే సిబ్బంది కూడ తక్కువే- పదిమంది. అయితే ఎప్పుడైనా అత్యవసర పరిస్థితులేర్పడి ఉపద్రవం సంభవిస్తే అప్పుడు అదనముగా మరికొంతమంది వీరికిసహాయం చేస్తారు ఈ హెచ్చరిక కేంద్రానికి ఎక్కువైన సైరన్లు, రేడియో ప్రసార వ్యవస్థయు, రేడియో టెలిఫోన్ వ్యవస్థయు కలవు. ఈ ప్రత్యేకమైన రేడియో వ్యవస్థలన్నియు సాధారణ రేడియోవ్యవస్థకు కలుపబడినవి సార్లాండు, రైన్లాండు- పలాటినేట్ అను రెండు రాష్ట్రాలకు సుమారు 2 వేల 5 వందల ప్రత్యేక హెచ్చరిక స్థానాలున్నాయి. గత ప్రపంచయుద్ధంలో ఉపయోగించబడిన సయిరన్‌ల వంటివి అన్ని జర్మన్ నగర కేంద్రాలలోనూ ఉన్నాయి. ఈ సయిరన్‌లు ఎప్పుడూ వినిపిస్తుండేటట్లు చూస్తారు. ఈ సయిరన్‌లను అగ్ని నిర్వాపకదళం వారు కూడా అవసరాన్నిబట్టి ఉపయోగిస్తుంటారు. ప్రతి శనివారం మిట్ట మధ్యాహ్నం ఈ సయిరన్‌లు మ్రోగించి పని చేస్తున్నదీ లేనిదీ చూస్తారు. ఇదిగాక "ఎలిసి. హెచ్చరిక" అను కొత్త సంకేతాన్ని కూడా ప్రవేశపెట్టారు. అది రేడియో ధార్మికధూళి అపాయకరమయిన మోతాదులలో గాలిలో ఉంటే జాగ్రత్తలు తీసుకొనుమని ప్రజలను హెచ్చరిస్తుంది.

వాతావరణములో రేడియో ధార్మికస్థితి సూచించే ప్రత్యేక పటాల ఆధారంగా పౌరరక్షణాధికారులు హెచ్చరిస్తుంటారు. వేటో అధికారులు జర్మన్ సైనికాధికారులు పౌరరక్షణ కేంద్రాలుపంపే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తుంటాయి, ఆ సమాచారాన్నంతటినీ కూర్చి అంతిమ హెచ్చరిక ప్రజలకు అందజేయడానికి రూపొందిస్తారు. బాడ్ క్రూజెనాక్‌లో ఉన్న పౌరరక్షణ హెచ్చరిక ప్రసార కేంద్రాలు అనేక ఇతర కేంద్రాలు అనేక సయిరన్ల కేంద్రాలకు కలుపబడుతాయి. కర్మాగారాలలోనూ, ఆసుపత్రులలోనూ, రవాణా సంస్థలలోనూ ఈ హెచ్చరిక సయిరన్‌లు స్థాపించబడుతాయి. విదారక సంబంధమయిన పెద్ద ప్రేలుడుశబ్దం చేస్తున్నప్పుడు కూడ హెచ్చరిక చేస్తారు.

ప్రథమ అమెరికన్ వ్యోమ నౌక

న్యూఢిల్లీ మొదలైన ఆసియా నగరాలలో ప్రదర్శనం

వాషింగ్టన్, ఏప్రిల్ 20

వ్యోమగామి జాన్ గ్లెన్ భూ ప్రదక్షిణ చేసిన వ్యోమ నౌక "ఫ్రెండ్‌షిప్" మళ్ళీ భూ ప్రదక్షిణ చేయనున్నది.

న్యూఢిల్లీతోసహా ప్రపంచంలోని 22 నగరాలలో ఈ వ్యోమ నౌక ప్రదర్శించబడుతుందని నాసా కార్యాలయంవారు బుధవారంనాడు ప్రకటించారు. ఈప్రదక్షిణ నేడే ప్రారంభమయింది. ఢిల్లీకి ఎప్పుడు వచ్చేదీ ఇతమైన ప్రకటిస్తారు.

గంట ఆకారంలో ఉండి, ఒకటన్ను బరువు ఉండే ఈవ్యోమనౌక మొదట బెర్ముడాలోని హామిల్టన్‌లో ఆ తరువాత లాటిన్ అమెరికా, యూరప్, ఆఫ్రికా, సమీప ప్రాచ్యం, దూర ప్రాచ్య దేశాలలో చూపబడుతుంది.

ఇకముందు జరుగబోయే మెర్క్యురీ పర్యటనలకు కర్నల్ గ్లెన్ సహాయి పడుతున్నారు కనుక ఆయనతోగంటతో కూడా పర్యటించుట లేదు.

వ్యోమ నౌకను తిరిగి అమెరికాకు ఆగస్టు మధ్య ప్రాంతంలో తీసుకు వస్తారు. తరువాతనియాటల్ సంతలో ప్రదర్శిస్తారు. అటు పిమ్మట స్మిత్సోనియన్ ఇన్‌స్టిట్యూట్‌లో శాశ్వతంగా దీనిని ప్రదర్శిస్తారు.

కర్నల్ గ్లెన్ భూ ప్రదక్షిణ చేసి రాగానే ఈ వ్యోమ నౌక ఎలా ఉన్నదో అలాగేప్రదర్శిస్తారు. అయితే భూ ప్రదక్షిణ కాలంలో దాని లో అమర్చబడిన కెమెరాలు, టేపు రికార్డులు మాత్రం ఉండవు.

ఆర్థోపెడిక్ ఆస్పత్రికి విద్యుత్తు సరఫరా

రు. 28 వేలు కేటాయింపు

హైదరాబాద్, ఏప్రిల్ 20

హైదరాబాదునగరంలోనూ మారేడుపల్లిలోనూ ఉన్న నిజాం ఆర్థోపెడిక్ ఆస్పత్రికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి సూపరింటెండింగ్ చీఫ్ ఇంజనీర్ ఆమోదించి ఖర్చుగాను రు. 2,000 లను కేటాయించాడు

గుంటూరు జిల్లా తెనాలితాలూకా, చిలువూరులో కేవ్యవసాయావసరాలకుకూడా విద్యుచ్ఛక్తి సరఫరాచేసే ప్రతిపాదనను చీఫ్ ఇంజనీర్ ఆమోదించి తత్సంబంధమైన ఖర్చులకై రు 24,700 లను కేటాయించారు.

నెల్లూరు జిల్లా రావూర్ తాలూకా తురుపుండ్ల (రామసాగరం)లో రెండు పారిశ్రామిక వ్యవసాయావసరాలకు వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీర్ ఆమోదించి తత్సంబంధమైన ఖర్చులకు రు 59 660 లను కేటాయించారు.

కర్నూలుజిల్లా నందికొట్కూరు 30 గృహావసరాలకు, 72 వీధి దీపాలకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ ప్రతిపాదన వామోదించి అందుకై రు. 85,290 లను కేటాయించారు.

అధికారులసాయిలో ఇండియా, నేపాల్ చర్చలు

వారి నివేదిక ఆధారంగా తిరిగి నేడు నెహ్రూ, మహేంద్ర సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

ఇండియా, నేపాల్ దేశాల అధికారులమధ్య యీవేళ చర్చలుమూడు గంటలుపైగాసాగాయి నేడుసెహ్రూ, మహేంద్రరాజులు కలియలేదు. వీరిరువురు రేపు చర్చలు కొనసాగిస్తారనీ ఉభయ దేశాల అధికారుల బృందాలు సమర్పించమన్న నివేదికను ఆధారపరచుకుంటారనీ తెలుస్తున్నది.

ఇండియా, నేపాల్ దేశాల అధికారులు యీ ఉదయం గంటన్నరకు పైగాను సాయంత్రం గంటన్నరసేపు సమావేశమయ్యారు. భారత ప్రభుత్వం తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయి, జాయింట్ సెక్రటరీ శ్రీ కె. ఎల్. మెహతా, నేపాల్‌లోని భారత రాయబారి శ్రీ హరీశ్వర దయాల్‌లు, నేపాల్ తరపున రక్షణశాఖ కార్యదర్శి శ్రీ వై. ఎన్. ఖనాల్, మేజర్ జనరల్ పదంబహదూర్ ఖత్రి, భారత దేశములోని నేపాల్ రాయబారి శ్రీ నరప్రకాష్ థాపాలు పాల్గొన్నారు.

భారతార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి, హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీవేళ నేపాల్ రాజు మహేంద్రను కలిశారు. వీరువిడివిడిగా మహేంద్రరాజుతో అరగంటసేపు చర్చించారు. భారతదేశంలోని అరబ్ దేశాల లీగ్ ప్రతినిధి క్లోవిస్ మక్సూద్, అల్జీరియా శాశ్వతిక ప్రభుత్వ ప్రతినిధి లయాషీయాకర్, పాకిస్థాన్ హైకమీషనర్ ఆగాహిలాలీలు కూడా ఆయనను నేడు కలిశారు.

మహేంద్రరాజు యీ సాయంత్రం ఇండియా-నేపాల్ దేశాలసంప్రదాయ చరిత్రను గురించి స్నేహాన్ని గురించి ప్రసంగించి వ్యవహారాలు భారతీయ మండలి సమావేశంలో ప్రసంగించారు.

స్థానిక సంస్థల ఉద్యోగులకు అకౌంటు పరీక్షలు

హైదరాబాదు, ఏప్రిల్ 20

మే 17, 18 వ తేదీలలో స్థానిక సంస్థల ఉద్యోగుల అకౌంటు పరీక్షలు దిగువ కేంద్రాలలో జరుగుతాయి.

విజయవాడ, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, విశాఖపట్నం:

సైంటిఫిక్ యితర వివరాలను అభ్యర్థులు త్వరలోనే వెలువడే ఆంధ్రప్రదేశ్ గజెటును పరిశీలించవచ్చు.

మైనార్టీ భాషల పట్ల రాష్ట్ర విధానం

మూడు అంశాల దృష్టితో రూపొందిందని ముఖ్య మంత్రి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 20

దేశంలో తక్కిన భాషా ప్రదేశాలతో పోలిస్తే ఆంధ్రులకు ప్రత్యేకించి నేడు ఆంధ్రులకు ఉమ్మడి రాష్ట్రాలు ఏర్పడినప్పటి నుండీ సమావేశములో మాట్లాడుతూ ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసమే భాషా రాష్ట్రాల ఏర్పాటు జరిగిందనీ దేశములో అన్ని భాషలకూ సమానారాధనలు లభించాల్సిందేనని ఆయన అన్నారు. భాష అందరినీ ఏకం చేయాలేనాని విభజించరాదని భాషా వివాదాలు ఎందుకు తలెత్తుతాయో అర్థంకావడంలేదని ఆయన పేర్కొన్నారు.

మాతృభాషాభిమానం మంచిదే గాని అది పరభాషా ద్వేషంగా మారరాదని ఆయన హెచ్చరించారు. భారతీయులు ఇంగ్లీషు, హిందీ, మాతృభాషల్ని నేర్చాల్సి ఉంటుందనీ జాతీయభాషపట్ల మన అభిప్రాయం ఎలా ఉన్నప్పటికీ ఇంగ్లీషు కొనసాగవలసిందేనని తన దృఢాభిప్రాయమనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఉర్దూభాష వెనుకగల సంప్రదాయమువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ ప్రాముఖ్యం అధికమైందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు ఉర్దూపట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానము ఆచారణమేమీ కాదనీ పరిపాలనా సౌలభ్యం. అందులు పరకగల అవకాశం, ఆర్థిక సాధనాలాభ్యస్థాన్ మైనారిటీ భాషలకు ప్రభుత్వం కొన్ని రాయితీలు కల్పిస్తుందన్నారు.

అంజుమన్ కార్యదర్శి హబీబుర్ రహమాన్ స్వాగతమిచ్చారు. అలీ దలీఖాన్ ధన్యవాదాలర్పించారు

నాంపల్లి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల "పేరెంట్స్‌డే" ఉత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 21

నాంపల్లి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో (తెలుగు) "పేరెంట్స్‌డే" ఈనెల 15వ తేదీ సాయంత్రం హైదరాబాద్ బాలికా పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెస్ శ్రీమతి ఆల్లేష అధ్యక్షతన జరుపబడినది.

ప్రధానోపాధ్యాయిని పాఠశాల ఆరంభము మొదలు నేటివరకు గల చరిత్రను క్లుప్తముగా నివేదికలో తెలిపారు. 1949లో నాంపల్లి మేమనాంధ్ర భాషా నిలయంలో ఈపాఠశాలలో కొలదిమంది విద్యార్థినులతో ప్రారంభించి క్రమేణా అభివృద్ధిగాంచి అన్ని ప్రాథమిక తరగతులు తెరువబడినవి. విద్యాకమిటీ ఏర్పాటై పాఠశాలకై ఒక సి. ఐ. బి. భవనము సంపాదింపబడింది. తదనంతరము స్థానిక ప్రభుత్వముద్వారా 18,000 రూ॥ లతో 7 గదులుగల ఒక భవనము నిర్మింపబడినది. ఇందులో విద్యాకమిటీ ద్వారా 8000 రూ॥ లు వసూలయియుండెను. అదనపు ఆరు గదులు 28000రూ॥లతో నిడబ్ల్యు.డి చే నిర్మింపబడినది. ఇప్పుడు 500మందికి పైగా విద్యార్థినుల సంఖ్య పెరిగి ఉన్నత పాఠశాలగా రూపొందినది. ఇప్పటి వరకు హెచ్. ఎస్. సి. పరీక్షకు 2 బ్యాచ్‌లు పంపబడినవి

అధ్యక్షురాలు తమ ప్రసంగంలో పాఠశాల కృషిని, విద్యాకమిటీ, ప్రజల సహాయ సహకారములను అభినందించినది. ఆమె ప్రత్యేకముగా విద్యాకమిటీ మెంబరగు శ్రీ కొమ్మువరపు సుబ్బారావు సేవలను కొనియాడుతూ ముందుగూడా వారి సహాయమువలన పాఠశాల దినదినాభివృద్ధి గాంచుతుందని ఆశించారు.

విద్యార్థినులచే వినోద కార్యక్రమం మరు నృత్యములు, డ్రామాలు, బుర్రకథ పాఠశాల ఉత్సవ సందర్భమున జయప్రదముగా నిర్వహింపబడినవి.

పాఠశాల బృందమునకు మరియు ఉత్సవములో పాల్గొనినవారి తలిదండ్రులకు ప్రధానోపాధ్యాయిని కృతజ్ఞతాభివందన సమర్పణతో కార్యక్రమము సమాప్తమయ్యెను

అద్దె-కొనుగోలు గృహాల కేటాయింపు

హైదరాబాదు ఏప్రిల్ 20

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోని వివిధ ప్రాంతాల్లో పూర్వపు పట్టణ అభివృద్ధి బోర్డు, టి.ఐ.టి.వారు ఆల్పాదాయ వర్గాలవారికి నిర్మించిన 501 గృహాలను అద్దెకొనుగోలు పద్ధతిపై కేటాయించడానికి వసాసింగ్ బోర్డు నిశ్చయించింది. హైదరాబాదు, ఐపీర్ బాగులలోని వసాసింగ్ బోర్డు కార్యాలయం నుండి దరఖాస్తు ఫారములను పొందవచ్చు. గన్‌పౌండ్రిలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదులో డిపాజిట్టు మొత్తాన్ని జమచేసి, చలాన్‌ను దరఖాస్తుతో పాటు జతపరచాలి. 1962 మే 16 వ తేదీలోపుగా దరఖాస్తులను దాఖల్ చేయాలి.

రాక పోకలు

ముఖ్యమంత్రి డాక్టరు ఎన్. సంజీవరెడ్డి ఏప్రిల్ 21 వ తేదీన ఉ॥ 9-10 గంటలకు బైలుదేరి కర్నూలువెళ్తారు. అక్కడినుండి జేతంచెర్ల, శ్రీశైలము, ఎర్రగుంట్ల, కొమ్మిరెడ్డిపల్లి, వార్లపురం, బోయినపల్లి, పుల్లగుమ్మి, కలుగొట్ల, బంగారుపేట, గోవర్ధనగిరి, ఉదుసులపాడు, యు. కొత్తపల్లి ఎర్రగుంట్ల, కోవర్లు, క్రోణాచలం, ధర్మవర